నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 453 శనివారం, ఆగస్టు 24, 2024 పేజీలు - 8 వెల : 3/-






ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ ను నిర్వహించే అవకాశం

## మాకు ఇప్పించండి

### కేంద్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మాండవీయ తో భేటీలో సీఎం రేవంత్

హైదరాబాద్ : కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్ మాండవీయతో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి

తరువాయి భాగం 12 లో

### సింగరేణి ఉపాధ్యాయుడిపై

## సస్పెన్షన్ వేటు

- ఆరోపణలు రుజువైతే కఠిన చర్యలు తీసుకుంటాం
- జీఎం(ఎడ్యుకేషన్) వెల్లడి

కొత్తగూడెంఆగస్టు23(వుదయం ప్రతినిధి): కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణలపై నేపథ్యంలో అతడిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉపాధ్యాయుడు పోలీసుల అదుపులో ఉన్నారని, తక్షణమే ఇతనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించామని జనరల్ మేనేజర్(ఎడ్యుకేషన్) బి.నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విచారణ తర్వాత ఆరోపణలు రుజువైతే తీవ్ర చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ విషయంలో బాలికలు, వారి తల్లిదండ్రులకు పూర్తి భరోసా ఇస్తున్నామని, అలాగే ఇటువంటి ఉదంతాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సత్ప్రవర్తన లేని ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థుల భద్రతకు యాజమాన్యం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# స్పీడ్

- రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మిషన్
- 19 ప్రాజెక్టులపై స్పెషల్ ఫోకస్
- ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ
- పనులను వేగంగా పూర్తి చేసే సంకల్పం



హైదరాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం మరో కీలకమైన అడుగు ముందుకేసింది. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంది. స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టివ్ ఎఫిషియంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ) పేరుతో సరి కొత్త కార్యాచరణ చేపట్టింది.

ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 19 ప్రాజెక్టులు, పనులను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షిస్తారు. సంబంధిత విభాగాల అధికారులతో నెలకోసారి సమావేశమవుతారు. ఈ పనులన్నింటినీ నిర్ణీత వ్యవధిలో సమర్థవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. 'స్పీడ్' నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా పనులు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రామాణికమైన మౌలిక సదుపాయాల కల్పనలో వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు, అవరోధాలన్నింటినీ అధిగమించేందుకు స్పీడ్ ప్రత్యేక చొరవ ప్రదర్శిస్తుంది.

ఆలస్యం జరగకుండా నేరుగా ముఖ్యమంత్రి స్థాయిలో అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

పట్టణాలకే పరిమితం కాకుండా... అన్ని ప్రాంతాల్లోని అభివృద్ధి పనులపై స్పీడ్ దృష్టి కేంద్రీకరిస్తుంది.స్పీడ్ కార్యక్రమంలో భాగంగా తమ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు,



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన మందకృష్ణ మాదిగ

హైదరాబాద్ :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గారు కలుసుకున్నారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖామాత్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారితో పాటు మంత్రిని కలిసిన మందకృష్ణ.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ గారితో పాటు, ఎమ్మెల్యేలు వేముల వీరేశం గారు, కవ్వంపల్లి సత్యనారాయణ గారు, కాలె యాదయ్య గారు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు గారు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ గారితో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ విచారణ

## సెప్టెంబర్ 5కు వాయిదా

### సీబీఐ విచారణకు ప్రత్యేక కోర్టు అనుమతి

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ, బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ల విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 5కు వాయిదా వేసింది. మరోవైపు ఈ కేసులో కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదైన అవినీతి కేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌ను విచారించనున్నట్లు తెలిపింది.

ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ భావేజాకు సీబీఐ ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సీబీఐ అరెస్టు చేసింది. ఆయన జ్యుడీషియల్ కస్టడీ ఆగస్టు 27న ముగియనుంది. ఇదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతుల కోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఆగస్టు 12న న్యాయస్థానం పేర్కొంది. ఈ క్రమంలోనే సీఎం కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు అనుమతి పొందినట్లు సీబీఐ పేర్కొంది



## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

కీవ్: భారత ప్రధాని నరేంద్ర మోడీ నేడు ఉదయం 7.30 గంటలకు ఉక్రెయిన్ చేరుకున్నారు. పోలాండ్ నుంచి ఆయన రైలులో కీవ్ చేరుకున్నారు. పోలాండ్ లో గురువారం పర్యటన ముగించుకున్న మోడీ రైలు మార్గం ద్వారా ఉక్రెయిన్ చేరుకున్నారు. భారత్ శాంతికి మాత్రమే వారధిగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఆయన పర్యటన వివరాలను భద్రత పరంగా గోప్యంగా ఉంచారు. కాగా కీవ్ లో భారత సంతతి ప్రజలు ఆయనకు జెండా ఊపుతూ స్వాగతం పలికారు.

తదుపరి మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో భేటీ కానున్నారు. 1991లో సోవియట్ నుంచి విడిపోయిన ఉక్రెయిన్ ను మోడీ సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్ స్కీ ఆహ్వానించినందునే మోడీ ఉక్రెయిన్ పర్యటిస్తున్నారు.దినట్లు సీబీఐ పేర్కొంది



### కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి భేట

హైదరాబాద్ : కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి భేటీ టీ-ఫైబర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీ ఫైబర్ లక్ష్యం ఆప్టికల్ ఫైబర్ ద్వారా అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడం టీ-ఫైబర్ యొక్క ప్రధాన ఉద్దేశం 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడం గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ. 300 కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించడం లక్ష్యం టీ-ఫైబర్ అమలుకు గానూ జాతీయ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని కేంద్ర మంత్రి సింధియాకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి పంపించిన డీపీఆర్ ను ఆమోదించాలని కేంద్ర మంత్రి సింధియాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ-ఫైబర్ కు వర్తింపజేయాలని వినతి టీ-ఫైబర్ కు రూ. 1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని కేంద్ర మంత్రి సింధియాను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి

## స్ట్రాంగ్ కౌంటర్

- నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉన్నట్లుగా నిరూపించాలని సవాల్
- రేవంత్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్‌లో జన్వాడ ఫామ్‌హౌజ్ కేటీఆర్‌దన్నారు
- ఇప్పుడు నా ఫ్రెండ్ వద్ద లీజు తీసుకున్నాడని బుకాయిస్తున్నాడని ఎద్దేవా

హైదరాబాద్ : అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రా ముందుగా బఫర్ జోన్‌లో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌ను కూల్చివేయాలంటూ బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు శుక్రవారం పొంగులేటి స్ట్రాంగ్ కౌంటర్ వేశారు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉన్నట్లు.. కేటీఆర్, హరీశ్‌రావు నిరూపించాలని సవాల్ విసిరారు. అలాగే ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ లో నాకు సంబంధించి ఒక్క ఇటుక ఉన్నా కొత్త టేప్ పెట్టి కొలిచి కూల గొట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చెబుతున్నానన్నారు. నేను అధికారంలో ఉన్నందునా అధికారులపై నమ్మకం లేకపోతే మీరే వెళ్లి కొలిచి నిర్ణయించాలని కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. ఈ పొంగులేటి ఎప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులతో విమర్శలు పడే చాన్స్ ఇవ్వడన్నారు. మీ ప్రతిపక్ష హోదాను, పార్టీని కాపాడుకునేందుకు రెవెన్యూ మంత్రిగా ఉన్న నాపై అక్రమాల పేరుతో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.మీలాగా మీరు నివసించే ఇల్లు నాది కాదని చెప్పనని పొంగులేటి తప్పుబట్టారు. జన్వాడ ఫామ్ హౌజ్ (%జీఉఅఋఋ ఖీఋఎవ ఎశీబంవ%) నా ఫ్రెండ్‌కు చెందినదని, నేను లీజుకు మాత్రమే తీసుకున్నానని కేటీఆర్ చెబుతున్నాడని, అలాంటప్పుడు జన్వాడా ఫామ్‌హౌస్‌పై డ్రోన్‌లు ఎగురవేశారని రేవంత్‌రెడ్డిపై కేసులు పెట్టారని, ఆ ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ ఇంటిపైనే అక్రమంగా డ్రోన్‌లు ఎగరేశారని ఎందుకు పేర్కొన్నారని పొంగులేటి నిలదీశారు. నీలాగా నేను బుకాయించానని, నేను ఉంటున్న ఇల్లు ప్రస్తుతం నా కొడుకు పేరుతో ఉందని, ఐనప్పటికి మీలాగా నేను తప్పించుకోనని, అది నా ఇల్లుగానే చెబుతానన్నారు. సామాన్యుల మేలు కోసమే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లలో కోర్టులు చెప్పినా పట్టించుకోకుండా బఫర్ జోన్‌లలో బీఆరెస్ మంత్రులు, ప్రజాప్రతినిధులు అక్రమ కట్టడాలు కట్టారన్నారు. అవన్ని సక్రమమైతే హైడ్రాను చూస్తే వారికి ఎందుకు భయమన్నారు. హైడ్రాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కోర్టు కూడా స్వాగతించిందని గుర్తు చేశారు.

### పిచ్చి పిచ్చి రీల్స్ చేస్తున్నారా..

## జాగ్రత్త సుమా

హైదరాబాద్: సోషల్ మీడియాలో కొందరి విపరీత ధోరణి సమాజంలో ఇతరులకు తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. తాజాగా యూట్యూబర్ హర్ష(మహాదేవ్) అనే వ్యక్తి ఘటనే తీసుకోండి. వైరల్ కావడం కోసం డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ.. దాన్ని రీల్ తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాడు. వీడియో వైరల్ కావడం పక్కనుంచితే.. హర్షనే వైరల్ అయిపోయాడు. హర్షని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇలాంటి పిచ్చి వీడియోలు చేస్తూ.. పబ్లిసిటీ కోసం పాకులాడే వారికి పోలీసులు శుక్రవారం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.వైరల్ కావడం కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు సూచించారు. రీల్స్ కోసం సమాజానికి ఇబ్బంది కలిగేలా దుశ్చర్యలు, పిచ్చి చేష్టలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇలాంటి వారిపై కేసులతో చట్టాలు స్వాగతం పలుకుతాయని, జాగ్రత్త అంటూ హెచ్చరించారు. యూట్యూబర్ మహాదేవ్‌పై BNS 292,125తోపాటు పలు సెక్షన్ల కింద కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**పిచ్చి ముదిరితే కేసులే..**

సోషల్ మీడియాలో పాపులార్ కావడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లలో కొందరు పైత్యం ప్రదర్శిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇష్టారీతిగా రీల్స్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. యూట్యూబర్ హర్ష కూడా పిచ్చి రీల్ ఒకటి చేసి రెచ్చిపోయాడు. కూకట్‌పల్లిలో డబ్బులను గాల్లోకి ఎగిరేసి వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. అక్కడున్న కొంతమంది డబ్బులను తీసుకోవడానికి ఎగబడ్డారు. ఒక్కసారిగా జనం పోగవడంతో రోడ్లపై వెళ్తున్న వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అతను తీసిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టాడు. ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.

## ప్రజావాణికి 1,150 దరఖాస్తులు...



హైదరాబాద్, ఆగష్టు 23 :: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 1150 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610, విద్యుత్ శాఖ, సింగరేణి కి సంబంధించి 115, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# త్రివేణి లో ఘనంగా నేషనల్ స్పేస్ డే!






వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:త్రివేణిలో స్పేస్ డే సందర్భంగా శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ సంతకాల సేకరణ.స్థానిక త్రివేణి స్కూల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు చంద్రయాన్ 3 విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ శివ కీర్తన మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల మరియు అంతరిక్షరంగా శాస్త్రవేత్తల నిరంతర కృషి ఫలితంగా చంద్రయాన్ 3 గత ఏడాది సరిగ్గా ఈ రోజే చంద్రుని మీద ల్యాండ్ అయ్యి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని చంద్రుని చేరుకున్న నాలుగో దేశంగా దక్షిణ ధ్రువంలో ల్యాండ్ అయిన మొదటి దేశంగా నిలబెట్టి అంతర్జాతీయంగా భారతదేశాన్ని సమున్నత స్థాయిలో నిలబెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఓ వెంకట్రావు విద్యార్థులతో జయహో ఇస్రో జయహో భారత్ అంటూ విద్యార్థులు యువత ఈ స్ఫూర్తితో భారతదేశాన్ని మరింత ప్రగతి పథంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. త్రివేణి స్కూల్ సైన్స్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ టచ్చింగ్ లైఫ్ వైల్డ్ టచింగ్ ది మూన్ ఇండియాస్ స్పేస్ సాగా అనే నిదానంతో అంతరిక్షంలో భారత్ మరిన్ని విజయాలు సాధించి వాటి ఫలితాలు ప్రజలకు చేరాలని భారత్ రాబోయే అంతరిక్ష ప్రయోగాలలో ప్రపంచానికే మార్గదర్శి అవుతుందని ఆకాంక్షిస్తూ మొట్టమొదటి జాతీ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీసుధ సి ఆర్ ఓ వెంకట్రావు సి ఎస్ ఓ సుబ్బారావు,క్యాంపస్ ఇన్చార్జి క్రాంతి, త్రివేణి సైన్స్ క్లబ్ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫైనాన్సియల్ లిటరసి పై సర్టిఫికెట్ కోర్స్

**-3నెలల సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభించిన ప్రిన్సిపల్ డా.కె.హుస్సేన్**




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ మరియు ఫ్టి. మరియ.సీల్ ఫైనాన్సియల్ లిటరసీ పై సర్టిఫికెట్ కోర్సును శుక్రవారం ప్రారంభించడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థిక అక్షరాస్యతను కల్పించడం

ఈ కోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ప్రిన్సిపల్ డా.కె.హుస్సేన్ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఉమెన్ ఇంట్రెప్రెనేర్షిప్ పై రిసోర్స్ పర్సన్ షేక్ సుభాని అవగాహన కల్పంచారు. ఈ కోర్స్ యొక్క కాల వ్యవది మూడు నెలలు ఉంటుందని మరియు ఈ కోర్స్ ను పూర్తి చేస్తే మంచి భవిష్యత్ ఉంటుందని హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డా.బి.శరత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో. ఇక్ఆసీ.కోఆర్డినేటర్ డా.యన్.తిరుమల్ రెడ్డి , కామర్స్ అధ్యాపకులు డా.సి.చంద్రశేఖర్, బి.శ్రీనివాస్ , పి.హరిత మరియు టెస్క్. మెంటార్ అంజయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. అర్హులైనటువంటి ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాజ్ మాట్లాడుతూ, రుణమాఫీకి రేషన్ కార్డును 15లోకి తీసుకోవడంతో అర్హులైన రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. రుణం తీసుకున్నటువంటి ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు. రుణమాఫీ చేయడంలో అడ్డదిడ్డంగా మాట్లాడుతూ రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే రైతులు ఒరుకోపోరని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిబంధన లేకుండా రైతులందరికీ రుణమాఫీ కావాలని జిల్లా కలెక్టర్ ముందు ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

# సిద్ధార్థ్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం.




-వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:మెదక్ :లి పట్టణంలోనిద్ధార్థ విద్యాసంస్థల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చంద్రయాన్ 3 విజయవంతమై ఏడాది అవుతున్న సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన చంద్రయాన్ 3 నమూనాను ప్రదర్శించారు. అనంతరం విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ.. భారతదేశం శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక విద్య, వైద్య పరంగా అవధులు దాటి అంతరిక్షానికి సైతం వెళ్లడానికి సిద్ధమైన నేటి భారతం మనందరికీ గర్వకారణమన్నారు. అజ్ఞానం వంటి విజ్ఞానం వైపు చీకటి నుండి వెలుగు వైపుకు నడిపించేది సైన్స్ అని విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు మొగ్గు చూపాలని వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి మాట్లాడుతూ.. ఖగోళంలో జరిగే అంతరిక్ష మార్పులను గమనిస్తూ, సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫేక్ మెసేజ్లను నమ్మవద్దు ఎస్పీ రూపేష్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లాలో రాత్రి వేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు పోలీసులు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూర్ రూపేష్ స్పందించారు. సోషల్ మీడియాలో పేర్కొన్న నెంబర్లు తెలంగాణ పోలీసులవి కావని ప్రజలు ఇటువంటి మెసేజ్లను నమ్మవద్దని కోరారు. ప్రజలు వచ్చినటువంటి మెసేజ్లను చూసి దేనికి పడితే దానికి ఫోన్ చేయకూడదని అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ నేరగాళ్లు రాత్రివేళలో ఒంటరిగా ప్రయాణించే మహిళలకు వలలు వేసే ప్రయత్నంలో ఉన్నారని అటువంటి మెసేజ్లను ఎప్పుడు ఎవరు నమ్మరాదని ఆయన తప్పుడు మెసేజ్లు ఏవైనా వచ్చినట్టు ఉంటే దగ్గర్లో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. ఫోన్లు చేసి ఎవరైనా బెదిరించి తప్పుడు సమాచారం ఇస్తే అలాంటి వారిపై కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. వారిపై తగినటువంటి చర్య తీసుకుంటామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభు దాన్యం..



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా ప్రభు ధాన్యం నియమితులయ్యారు. జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్రన్న శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తనకు ప్రభుత్వ న్యాయవాదిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కోర్టు అనుబంధ కోర్టులో ప్రభుత్వం తరఫున తన వాదనలు వినిపిస్తానని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కోర్టులో తమకు ప్రభుత్వ న్యాయవాదిగా నియమి కం కావడం వల్ల సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఇంతమందిలో నాకు ప్రభుత్వ న్యాయ కాదా అవకాశం కల్పించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశం వచ్చినందుకు నేను సంబంధిత కోర్టులలో ప్రభుత్వం తరఫున నా యొక్క సమిష్టి కృషితో పనిచేస్తానని ఆయన తెలిపారు.

# గురుకుల పాఠశాల భవనం పై నుంచి దూకిన విద్యార్థి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.. సంగారెడ్డి పట్టణంలోని బిజీ గురుకుల పాఠశాల భవనం పై నుంచి విద్యార్థిని వైష్ణవి దూకిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఐదవ తరగతి చదువుతున్న వైష్ణవి విద్యార్థిని గురుకుల పాఠశాల లో ఉండటం ఇష్టం లేక భవనంపై నుంచి దుకినట్లు ప్రిన్సిపల్ రజిని తెలిపారు. రెండు కాళ్లకు తీవ్ర గాయాలైన విద్యార్థిని వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్సిఓ ప్రభాకర్ ప్రమర్శించారు. మనోధైర్యం లేనటువంటి పిల్లలను పాఠశాలలో చేర్పించరాదని ఆయన తెలిపారు. ప్రతిరోజు చాలామంది పిల్లలు విద్యార్థి నీకు చదువుతోపాటు ఆటలు ఆడుకుంటుంటారు ఈమె ఇలాంటి పరిస్థితుల్లో దిగిందోనని అపోలో ఉన్నప్పటికీ ఆమె హాస్టల్లో ఉండకూడదని నిశ్చయించుకొని దొరికినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినికి కాళ్లకు గడ్డి దెబ్బలు తాగినట్లు వైద్యులు తెలిపారు చికిత్స మెరుగ్గా అందించాలని వైద్యులకు ఆదేశించారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగుల ధర్నా.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సిపిఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. అనంతరం సిపిఎస్ పత్రాలను కలెక్టర్ కార్యాలయం ముందు దహనం చేశారు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చినటువంటి సిపిఎస్ విధానం రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆయన వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా సిపిఎస్ విధానాన్ని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి అంజయ్య, సంయుక్త కార్యదర్శి ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్




నర్సాపూర్, వాస్తవ తెలంగాణ:నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క క్యాంప్ లో సుమారు 150 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగిందని వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి లోని హెడ్ క్వార్టర్స్ కి రెఫర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కరుణ జనరల్ మెడిసిన్ , గ్రామ పంచాయతీ సెక్రటరీ మల్లేష్ ,కొండి మల్లేశం,కొండి మల్లయ్య,బాలరాజు,కొత్త నర్సింలు,రాజిపేట లక్ష్మయ్య,దాసరి కిష్టయ్య, లొంక రుక్కమ్మ , హాస్పిటల్ సిబ్బంది బిక్రమ్ , సైదుల్ , రిన , ప్రభుదాస్ , తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం



సదాశివపేట వాస్తవ తెలంగాణన్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటఎస్వి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వినియోగదారుల అవగాహన సదస్సు కార్యక్రమం జరిగినది. ఈ యొక్క అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ అయినా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిఐసి సంగారెడ్డి చైర్మన్ మరియు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ, సంగారెడ్డి జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి ఎం అనిల్ గారు మరియు సంగారెడ్డి జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అమృత శ్రీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సంగీత రాజ్ ఫీలింగ్ ఫ్యూయల్ డ్రాప్స్ సి ఓ రాధాకృష్ణ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఎఫ్ ఎస్ ఎస్ ఏ హై ఎస్ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అఫ్ అథార్టీ ఇండియా సూచనల మేరకే ప్యాకింగ్ పై ఉన్న నీయమ నిబంధనలను చూసి కొనుక్కోవాలని అధిక రంగులో ఉన్న ఫుడ్స్ ను కొనుక్కో రాదని కచ్చితంగా ఎమ్మార్పీలను మరియు మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్పైరీ డేట్ లను కచ్చితంగా చూసి కొనుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు




# జర్నలిస్టు రాజు ను పరామర్శించిన కత్తి కార్తీక

- ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీకగౌడ్
- జర్నలిస్ట్ రాజు ప్రమాద విషయం తెలుసుకొని ఆర్థిక సాయం చేసిన కత్తి కార్తిక



వాస్తవ తెలంగాణ,సిద్దిపేట జిల్లా బ్యూరో: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్షిపూర్ గ్రామం వాసి జర్నలిస్ట్ రాజు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కత్తి కార్తీక గౌడ్ జర్నలిస్ట్ రాజును తన స్వగృహంలో పరామర్శించి మనోధైర్యం చెప్పరు కుటుంబ సభ్యులను అమే ఓదార్చారు.కార్తీక్ గౌడ్ వెంట జర్నలిస్ట్ యాడారం భాస్కర్, గౌడ్,వైస్ ఎంపీపీ మాజీ ఆస్కా రవి,కొత్త దేవి రెడ్డి సంఘం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదమ్ములను ఆశీర్వదించిన చెల్లెమ్మ



వాస్తవ తెలంగాణ న్యూస్‌లి పుల్కల్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని డీలర్ రవికుమార్ అన్నారు. ఆత్మీయత అనురాగానికి నిలువెత్తు సాక్ష్యం రక్షాబంధన్ అని సోదరా భావానికి సాక్షాత్కారం రాఖీ అన్నారు. శుక్రవారం అన్న రవికుమార్ తమ్ముడు శేఖర్ కు కవిత నివాసంలో రాఖీ కట్టింది .తన అన్న దమ్ములతో కలిసి రక్షాబంధన్ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు .మంగళ హారతులు ఇచ్చి రాఖీ కట్టి మిఠాయి తినిపించింది .ఈ సందర్భంగా చెల్లెలు కవిత మాట్లాడుతూ తన కుటుంబ సభ్యుల తో కలిసి ఇంతటి ఆత్మీయత కనబరచడం ఎంతో అదృష్టమని తమ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపింది .అంతకుముందు శాలువాతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజలక ఆర్ఓఆర్ ప్రయోజకరంగా ఉండేలా చూడాలి....

**-ప్రజలకు, రైతులకు ప్రయోజనకారిగా ఉండే విధంగా ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.**




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఆర్ ఓ ఆర్ ముసాయిదా చట్టం 2024 అమలుపై వివిధ వర్గాల ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన చర్చా వేదికలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నరసాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ . రైతుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం అందరితో సమాలోచన చేసి చట్టం తెచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ చర్చా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన హక్కుల రికార్డు బిల్లు 2024 రూపకల్పన సందర్భంగా న్యాయవాదులు, రైతులు, రైతు సంఘాలు, రైతులు, పదవీ విరమణ చేసిన అధికారులు, సిబ్బంది, మేధావులు ఇలా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయ సేకరణకు చర్చా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నూతన చట్టం తేవడం ద్వారా రైతుల ఇబ్బందులు తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం చట్టం రూపకల్పనలో క్షేత్రస్థాయిలో ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవాలనిఈ నూతన ముసాయిదా చట్ట రూపకల్పనలో భాగంగా అభిప్రాయ సేకరణలో ఇచ్చిన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్ట రూపకల్పనలో భాగంగా ప్రభుత్వం అభ్యంతరాలు సలహా, సూచనలు కొరకు ప్రభుత్వం వెబ్ సైట్ కూడా అందుబాటులోకి తెచ్చిందని వెబ్సైట్లో కూడా మీ యొక్క సలహాలు సూచనలు ప అందజేయాలని ఆయన సూచించారు. రైతులకు స్వేచ్ఛగా సక్రమంగా హక్కులను కల్పించే చర్యల్లో ఇలాంటి చర్చా వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో , వ్యవసాయ అధికారి గోవింద్ అన్ని మండలాల తాసిల్దారులు, న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు, రైతు సంఘాల నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

- రైతులు లేని బీఆర్ఎస్ ధర్నా రాజకీయ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకుల ధర్నా కాంగ్రెస్ నాయకుల వెల్లడి
- రుణమాఫీ పై బిఆర్ఎస్ నాయకులు చేసిన విమర్శల పై గుమ్మడిదలలో కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్







వాస్తవ తెలంగాణ గుమ్మడిదల న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ దే రెండు లక్షల రుణమాఫీ చరిత్రలో మిగిలిపోతుందని స్థానిక కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ సందర్భంగా. స్థానిక గుమ్మడిదల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింగారావు అధ్యక్షతన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ రుణమాఫీ చెయ్యలేదు. రైతుల మిత్తి పైసలు మాత్రమే మాఫీ చేసిందని అన్నారు. టిపిసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ పార్టీ చేయని పని కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు గత చంద్రబాబు,కేసిఆర్ ప్రభుత్వాల్లో రైతుల సంక్షేమం కోసం ఎన్నో దర్నాలు రాస్తారోకోలు లాఠీ దెబ్బలు తిన్నమన్నారు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ కి ఎన్నికల్లో ప్రజలు ఒక్క సీటు ఇవ్వలేదని గుర్తు చేశారు మాజీ సర్పంచ్ తులసీదాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నిర్వహించిన ధర్నా, రైతులు పాల్గొనలేదని వాపోయారు. మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పది సంవత్సరాల్లో రుణమాఫీ చేయడం చేతకాలేదు కానీ ఇప్పుడు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీ అంటే ఏందో చూపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు రాజీనామా మాట నిలబెట్టుకోవాలని అన్నారు. సోలక్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ధైర్యం ఉంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు కండువా మార్చకుండా పది సంవత్సరాలు మాలాగా ప్రతిపక్షంలో ఉండండి అని ప్రశ్నించారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ మాట్లాడుతూ హరీష్ రావు నీవు మాట మీద ఉండి వెంటనే రాజీనామా చెయ్ బిఆర్ఎస్ పార్టీ లో నాయకులు ఎన్ని రోజులు ఉంటారో మీకే తెలియదు అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులకు సూచనల చేశారు రుణమాఫీ కాని వాళ్ళు వ్యవసాయ అధికారులను కలిస్తే రుణమాఫీ చేస్తారని ఏమైనా ఇబ్బందులు ఉంటే మేము అండగా ఉంటామని తెలిపారు రైతులు బిఆర్ఎస్ నాయకుల మాటలు విని అయోమయ పరిస్థితికి గురి కావోద్దని రైతులు ఆందోళన చేయవద్దని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ గౌడ్,గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు,వడ్డే క్రిష్ణ,మండల మాజీ అధ్యక్షులు మద్ది వీరారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మద్ది ప్రతాప్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి,పెంటారెడ్డి మాజీ సర్పంచ్ తులసీదాస్,పడమటి లక్ష్మారెడ్డి,రవీందర్రెడ్డి, ఆంజనేయులు ,బాలకృష్ణ, రాజిరెడ్డి,సుధాకర్,రవీందర్ రెడ్డి,నర్సిలు,సూరారం, సందీప్,బిక్షపతి,జంగరెడ్డి,ఉమ్మడి మండలాలకు సంబంధించిన వివిధ గ్రామల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచే ఫుడ్స్

సాధారణంగా వైద్యులు వర్షాకాలంలో కొన్ని ఆహార పదార్థాలను దూరం పెట్టమని చెబుతుంటారు. వర్షాల వల్ల వాతావరణం చాలా చల్లగా ఉంటుంది. అదే సమయంలో అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. దీనికి ప్రధాన కారణం ఇన్ఫెక్షన్లు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం. వానా కాలంలో ఇమ్యూనిటీని పెంచే కూరగాయలను తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం.. ఆనపకాయను మనం నిత్యం తింటూనే ఉంటాము. దీనిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇది శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. దీనిలో విటమిన్ సి, కాల్షియం, ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, ఈ కూరగాయని తినని వారు అలవాటు చేసుకోండి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ పని తీరును మెరుగుపరుస్తుంది. కాకరకాయను మనలో చాలామంది దూరం పెడతారు. కానీ, ఇది మన ఆరోగ్యానికి మంచిది. ఎందుకంటే, దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ ని పెంచుతుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. టొమాటోని కూడా వర్షాకాలంలో ఎక్కువగా తీసుకోవాలి. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి మన శరీరంలో వైట్ బ్లడ్ సెల్స్ ని పెరిగేలా చేస్తాయి.

# వర్షాకాలంలో స్కిన్‌ను ఎలా కాపాడుకోవాలి?



వాతావరణ మార్పుల వల్ల చర్మంపై అదనపు నూనె ఉత్పత్తి అవుతుంది. లేదంటే చెమట వస్తుంది. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక రంధ్రాలు మూసుకొని పోయి మొటిమలు కూడా వస్తాయి. అదనంగా, తేమతో కూడిన పరిస్థితులు చర్మాన్ని అంటువ్యాధులు, చికాకుకు గురి చేస్తాయి. వాతావరణం చల్లగా ఉండటం, ఈ చల్లటి వాతావరణంలో తేమ ఎక్కువ ఉండటం వల్ల స్కిన్ సమస్యలు ఎక్కువ వస్తుంటాయి. అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఈ వర్షాకాలపు సమస్యల నుంచి మీరు బయటపడవచ్చు. 1. టీ ట్రీ ఆయిల్: టీ ట్రీ ఆయిల్‌లో సహజ యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను తగ్గించి, ఎర్రగా మారిన చర్మానికి ఉపశమనం అందిస్తాయి. దీన్ని రాయడం వల్ల రంధ్రాలలోకి వెళ్లి మలినాలను తొలగిస్తుంది. మొటిమలను తగ్గించడంలో సహాయం చేస్తుంది. 2. అలోవెరా జెల్: అలోవెరా జెల్ స్కిన్ కు మంచి ఉపశమనం అందిస్తుంది. ఇది సహజమైన మాయిశ్చరైజర్. చికాకుగా అనిపించే చర్మాన్ని కూల్ చేసి మంటను కూడా తగ్గిస్తుంది. అంతేకాదు దానిలో ఉండే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు కలిగించే బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. 3. వేప ముద్ద:వేప శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్. యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మొటిమలు కలిగించే బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప పేస్ట్‌ను చర్మానికి అప్లై చేయడం వల్ల రంధ్రాలను శుభ్రపరచవచ్చు. ఎరుపును తగ్గించవచ్చు. భవిష్యత్తులో పగుళ్లు ఏర్పడకుండా జాగ్రత్త తీసుకోవచ్చు. 4. తేనె, దాల్చిన చెక్క: తేనె యాంటీ బాక్టీరియల్ లక్షణాలతో సహజ హ్యూమెక్టెంట్ గా పని చేస్తుంది. దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉన్నాయి. ఈ రెండు కలిసి మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మంటను తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది నూనెను అధికంగా ఉత్పత్తి చేయకుండా నిరోధిస్తుంది. 5. గ్రీన్ టీ: గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చర్మంపై బ్యాక్టీరియాతో పోరాడుతాయి. చల్లారిన గ్రీన్ టీని స్కిన్ మీద అప్లై చేయడం లేదా టోనర్‌గా ఉపయోగించడం వల్ల మీ స్కిన్ కు మంచి మెరుపు వస్తుంది. జిడ్డును తగ్గించి మీ స్కిన్ సమస్యలను కూడా తగ్గిస్తుంది. 6. నిమ్మరసం: నిమ్మరసంలో విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి సహజమైన ఎక్స్‌ఫోలియెంట్‌లుగా పనిచేస్తాయి. రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడంలో సహాయపడతాయి.

# సన్ బాత్ థెరపీ ప్రయోజనాలు



మారుతున్న కాలానుగుణంగా మనిషి జీవిత కాలం కూడా తగ్గుతుంది. తీసుకొనే అనారోగ్యకరమైన ఫుడ్‌ని బట్టి అతి చిన్న వయస్సులోనే అనేక వ్యాధుల బారిన పడి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా ఇంట్లోనే, ఏసీలో ఉంటూ సేద తీరుతున్నారు. కనీసం గంట కూడా సూర్యరశ్మిలో ఉండట్లేదు. సూర్యకాంతి నుంచి విడుదల అయ్యే విటమిన్ డి శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని విషయం తెలిసిందే. అయితే చాలామందికి సన్ బాత్ గురించి పెద్దగా తెలియదు. రోజూ కాకపోయినా అప్పుడప్పుడు సన్ బాత్ చేస్తుంటే ఎంతో ఆరోగ్యంగా ఉంటామని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఈ సన్ బాత్ అంటే ఏంటి? అసలు ఏ సమయంలో ఈ సన్ బాత్ చేయాలి? 1) సన్ బాత్ అంటే ఏమిటి, దాని ప్రయోగాలు:సూర్యకాంతిలో కొంత సమయం ఉండటాన్నే సన్ బాత్ అంటారు. రోజూ ఈ బాత్‌ను చేయడం వల్ల ఆరోగ్యానికి బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. సూర్యకాంతి నుంచి వెలువడే విటమిన్ డి మనకి తాకినప్పుడు బాడీ యాక్టివ్‌గా ఉంటుంది. ఈ సూర్యకాంతి నుంచి వచ్చే విటమిన్ డి కాల్షియంను గ్రహించడంలో సాయపడుతుంది. కాల్షియం ఎముకలను దృఢంగా ఉండేలా సాయపడుతుంది. అలాగే ఎముకల సాంద్రతను పెంచడంతో పాటు ఎముక పగుళ్ల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. బోలు ఎముకల వ్యాధి, రికెట్స్ వంటివి రాకుండా కాపాడుతుంది. అలాగే అధిక రక్తపోటును తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. 2) సన్ బాత్‌కి ఎంత సమయం వెచ్చించాలి: సాధారణంగా ఈ సన్ బాత్‌ను రోజుకి 15 నుంచి 30 నిమిషాలు చేస్తే సరిపోతుంది. ఇలా రోజూ చేయడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి తగినంత విటమిన్ డి అందడం వల్ల ఎలాంటి సమస్యలు రావు. వచ్చిన తట్టుకునే సామర్థ్యం సన్ బాత్ కల్పిస్తుంది. అయితే ఈ సన్ బాత్‌ను ఒక లిమిట్‌లో మాత్రమే చేయాలి. అంతకంటే ఎక్కువగా చేస్తే అనారోగ్య సమస్యలు కూడా వస్తాయి. అయితే చాలా మందికి డైలీ చేసే సమయం లేనప్పుడు వారానికి ఒక్కసారి చేసిన మంచి ప్రయోజనం ఉంటుంది. 3) అధిక సమయం వెచ్చిస్తే కలిగే నష్టాలు: సన్ బాత్‌ను ఎక్కువ సేపు చేయకూడదు. ఎవరైనా గంట కంటే ఎక్కువగా సూర్యకాంతిలో ఉంటే శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి చేసే సామర్థ్యం గరిష్ట స్థాయికి వెళ్తుంది. దీనివల్ల మీరు సూర్యరశ్మి తీసుకున్న ప్రయోజనం ఉండదు. గంట కంటే ఎక్కువ సమయం ఉంటే చర్మానికి హాని కలుగుతుంది. కొన్నిసార్లు చర్మ క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదముంది. అయితే సన్ బాత్‌ను వేసవిలో చేయకపోవడం మంచిది. ఈ సన్ బాత్‌ను చేస్తే చాలు ఆరోగ్యం బాగుంటుందని అనుకోవద్దు. దీనితో పాటు మంచి ఆహారం కూడా తీసుకోవాలి. అలాగే సన్ బాత్ వల్ల బద్ధకం పోతుంది. అలసట నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర కూడా మంచిగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి తగ్గి రోజంతా చాలా యాక్టివ్‌గా ఉంటారు. శారీరక ఆరోగ్యం కుదుటపడటంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. కాబట్టి రోజుకు కనీసం పది నిమిషాలైన సన్ బాత్ చేస్తే మంచి ఫలితాలుంటాయి.

# అందానికి జపనీస్ సీక్రెట్..



కొంతమంది కొన్ని బ్యూటీ టిప్స్ పాటిస్తూ వారి స్కిన్ మెరుపును పెంచుకుంటారు. కొందరు నేచురల్ ప్రొడక్ట్స్ వాడితే మరికొందరు మాత్రం ఖరీదైన ప్రొడక్ట్స్ లను వాడుతుంటారు. కానీ అన్ని ప్రొడక్ట్స్ అందరికీ సూట్ అవవు. కొన్ని సార్లు వాటి వల్ల సమస్య మరింత పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ఎంత ఖరీదు చేసే ప్రొడక్ట్స్ లను వాడినా సరే ఫలితం మాత్రం శూన్యంగా ఉంటుంది. దీంతో ఆయుర్వేదానికి షిఫ్ట్ అవుతారు మరికొందరు. అక్కడ కొన్ని సార్లు ఫలితాలు ఉంటే కొన్ని సార్లు ఉండవు. ఇక మందారం, తేనె, పసుపు, అలోవెరా వంటివి ఇంట్లోనే వాడుతూ స్కిన్ మెరుపును, చర్మ సమస్యల నుంచి దూరం అవుతుంటారు. ఇక మన ఇండియన్ సీక్రెట్స్ మీలో చాలా మందికి తెలిసిందే. కానీ ఇప్పుడు మనం ఒక బెస్ట్ ఫేషియల్ మసాజ్ గురించి తెలుసుకుందాం. మీరు బ్యూటీ పార్లర్ లో ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి ఉంటారు కదా. మసాజ్ లు, మేకప్, ఫేషియల్స్ తో తమ స్కిన్ ను కాపాడుకుంటారు. అయితే మీరు ఇలాంటివి అన్నీ చేస్తుంటే జస్ట్ ఇప్పుడు మనం చెప్పుకోబోయే చిన్న పని చేసి చూడండి.

మీకు మంచి రిజల్ట్ ఉంటుంది అంటున్నారు నిపుణులు. గువాషా.. ఇదేంటి పేరు కొత్తగా వింతగా ఉంది అనుకుంటున్నారా? ఇది జపనీస్ బ్యూటీ సీక్రెట్. మన ఇంతకు ముందు అనుకున్నాం కదా మన దేశీయుల సీక్రెట్ కాకుండా ఇతర దేశస్థుల సీక్రెట్ గురించి తెలుసుకుందామని.. సో స్టోరీ చదివేసేయండి. ఈ ఫేషియల్ మసాజ్ వల్ల చాలా లాభాలున్నాయి. అందులో ముఖ్యంగా గువా షా మసాజ్‌తో కలిగే లాభాలు ఒకసారి తెలుసుకోని ఆచరించండి. ఈ స్టోన్‌తో మసాజ్ చేస్తే ముడతలు, మచ్చలు తగ్గి ముఖ కాంతి మెరుగు అవుతుంది. గువా షా.. ఇది జపనీస్ బ్యూటీ సీక్రెట్. అక్కడ ఆడవారి స్కిన్‌కేర్‌లో కచ్చితంగా ఈ గువా షా స్టోన్ ను ఉపయోగిస్తారు. ఈ మసాజ్ చర్మంలో రక్తప్రసరణని పెంచి చర్మ కాంతిని పెంపొందిస్తుంది. చర్మాన్ని టైట్‌గా మార్చి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది ఈ గువాషా స్టోన్. దీనితో రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే స్కిన్ యంగ్‌గా కనిపిస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే ముడతలు, ఫైన్‌లైన్స్ తగ్గుముఖం పడుతాయి అంటున్నారు నిపుణులు. ఈ మసాజ్‌తో చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి ఎక్కువగా అవుతుంది. దీంతో స్కిన్‌లో సాగే గుణం పెరిగి మరింత అందంగా కనిపిస్తారు. అంతేకాకుండా, దీంతో మసాజ్ చేస్తే ముఖంపై వాపులు ఉన్నా సరే అవి తొలిగిపోతాయి. ట్యాక్సిన్స్ కూడా నయం అవుతాయి. ఈ స్టోన్‌తో మసాజ్ చేయడం వల్ల కండరాల ఒత్తిడి తగ్గి గ్లో పెరిగి ముఖం షైనీగా అవుతుంది. మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం బ్రైట్‌గా కనిపిస్తుంది. గువా షా స్టోన్‌తో మసాజ్ చేయడం వల్ల కంటి కింద నల్లని వలయాలు, వాపులు ఉన్నా సరే తగ్గుముఖం పడతాయట.. రెగ్యులర్‌గా మసాజ్ చేస్తే కళ్ళు చాలా అందంగా ఆకర్షణీయంగా మారుతాయట. మసాజ్ చేసేటప్పుడు కళ్ళ కింద ఏరియా దగ్గర చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి జాగ్రత్త వహించాలి. మీ స్కిన్‌కి సరిపోయే ఏదైనా సీరమ్ తీసుకుని ముఖానికి అప్లై చేసి ఆ తర్వాత ఈ రాయిని క్లీన్ చేసి అప్పుడు ముఖంపై మసాజ్ చేసుకోండి. కింద నుంచి పైకి స్ట్రోక్స్ ఇవ్వడం వల్ల మంచి రిజల్ట్ ఉంటుంది. దీని వల్ల చర్మ సమస్యలన్నీ దూరం అవుతాయి.

# 27 నుంచి ప్రీమియర్ ఎనర్జీస్ ఐపీఓ




హైదరాబాద్‌కు చెందిన సోలార్ సెల్స్, మాడ్యూళ్ల తయారీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ఈ నెల 27న ప్రారంభమై 29న ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ. 2,830 కోట్ల వరకు సమీకరించనున్న కంపెనీ.. ఇష్యూ ధరల శ్రేణిని రూ. 427–450గా నిర్ణయించింది. ఈ ఐపీఓలో పెట్టుబడి పెట్టాలనుకునే రిటైల్ మదుపరులు కనీసం రూ. 14,850 విలువ చేసే 33 షేర్ల కొనుగోలు కు బిడ్ వేయాల్సి ఉంటుంది. బిడ్ సైజును 33 షేర్ల చొప్పున పెంచుకునే వీలుంటుంది. ఐపీఓలో భాగంగా కంపెనీ రూ. 1,291.4 కోట్ల తాజా ఈక్విటీని జారీ చేయడంతో పాటు ప్రస్తుత ప్రమోటర్, వాటాదారులకు చెందిన రూ. 1,539 కోట్ల విలువైన 3.42 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిన విక్రయించనున్నట్లు కంపెనీ ఎండీ చిరంజీవ్ సింగ్ సలూజా, చీఫ్ గ్రోత్ ఆఫీసర్ అడపా శ్రీనివాస్ తెలిపారు. తాజా ఈక్విటీ జారీ ద్వారా సమకూరే నిధుల్లో రూ. 968.6 కోట్లను కంపెనీ తన అనుబంధ విభాగమైన ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో పెట్టుబడిగా పెట్టనుందని తెలిపారు. ఈ అనుబంధ విభాగం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న 4 గిగావాట్ సోలార్ పీవీ టాప్‌కాన్ సెల్, 4 గిగావాట్ సోలార్ పీవీ టాప్‌కాన్ మాడ్యూల్ తయారీ ప్లాంట్ కోసం ఈ నిధులను వినియోగించుకోనుంది. సెప్టెంబరు 3న కంపెనీ తన షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసే వీలుంది. లిస్టింగ్ అనంతరం కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 20,000 కోట్లకు పైగా ఉండే అవకాశం ఉంది. సోలార్ రంగంలో 29 ఏళ్ల అనుభవం కలిగిన ప్రీమియర్ ఎనర్జీస్.. 2 గిగావాట్ల సోలార్ సెల్స్, 4.13 గిగావాట్ల సోలార్ మాడ్యూళ్ల వార్షిక ఇన్‌స్టాలేషన్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుతం కంపెనీ ఐదు తయారీ యూనిట్లను కలిగి ఉంది. ఈ సంస్థ క్లయింట్ల జాబితాలో ఎన్‌టీపీసీ, టాటా పవర్ సోలార్ సిస్టమ్స్, పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, మాధవ్ ఇన్‌ఫ్రా తదితర కంపెనీలున్నాయి. తన ఉత్పత్తులను భారత్‌లో విక్రయించడంతో పాటు అమెరికా, చైనా, దక్షిణకొరియా, హాంకాంగ్, బంగ్లాదేశ్,
దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, నేపాల్, మలేషియా దేశాలకు ఎగుమతి చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం (2023–24)లో కంపెనీ రూ. 3,143 కోట్ల ఆదాయంపై రూ. 231 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

# దేశ జీడీపీపై షాకింగ్ న్యూస్..




ఏప్రిల్–జూన్ త్రైమాసిక వృద్ధి రేటును ఈ నెలాఖరులో ప్రకటించనున్నారు. ఈ ప్రకటనకు ముందు రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ (ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ) భారతదేశ వృద్ధి రేటుకు సంబంధించిన అంచనాను తెలిపింది. 2024–25 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉండదని ఐసీఆర్ఏ నివేదిక చెబుతోంది. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత ఆర్థిక వృద్ధి 6 శాతానికి తగ్గుతుందని రేటింగ్ ఏజెన్సీ అంచనా వేసింది. అంతకుముందు.. జనవరి–మార్చి త్రైమాసికంలో ఆర్థిక వృద్ధి 7.8 శాతంగా ఉండగా.. ఏప్రిల్–జూన్ 2023లో దేశ వృద్ధి రేటు 8.2 శాతంగా ఉంది. అటువంటి పరిస్థితిలో.. ఈ అంచనా సరైనదని రుజువైతే.
. ఇది 6 త్రైమాసికాలలో కనిష్ట స్థాయి అవుతుంది. అయితే.. మొదటి త్రైమాసికంలో క్షీణించినప్పటికీ మిగిలిన త్రైమాసికాల్లో జీడీపీ వృద్ధి వేగవంతమవుతుందని ఏజెన్సీ తెలిపింది. 2024–25లో భారతదేశ వృద్ధి రేటు 6.8 శాతంగా ఉంటుందని, ఇది 2023–24లో 8.2 శాతం కంటే చాలా తక్కువగా ఉంటుందని ఐసీఆర్ఏ అంచనా వేసింది. ఇటీవల ఆర్బీఐ కూడా తమ అంచనాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం వృద్ధి రేటును అంచనా వేసింది. ఈ ఏడాది దేశ వృద్ధి రేటు 6.5 నుంచి 7 శాతం మధ్యలో ఉండొచ్చని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎఫ్ఐసీసీ, ఐఎమ్ఎఫ్ ఈ ఏడాది 7 శాతం వృద్ధి రేటును అంచనా వేశాయి. ప్రపంచ బ్యాంకు వృద్ధి రేటు 6.6 శాతం, మోర్గాన్ స్టాన్లీ 6.8 శాతం, డెలాయిట్ 7 నుంచి 7.2 శాతంగా తమ అంచనాలను ప్రకటించాయి. మొదటి త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయం తగ్గడం, పట్టణ వినియోగదారుల డిమాండ్ తగ్గుదల కారణంగా ఆర్థిక వృద్ధిరేటు తగ్గే అవకాశం ఉంది. ఆగస్టు 30న, జూన్ త్రైమాసికానికి సంబంధించిన అధికారిక వృద్ధి రేటు డేటాను MoSPI విడుదల చేస్తుంది. ఆర్బీఐ వినియోగదారుల విశ్వాస సూచిక ప్రకారం.. పట్టణ వినియోగదారుల విశ్వాసంలో గణనీయమైన క్షీణత ఉంది. అదే సమయంలో .. గతేడాది బలహీనమైన రుతుపవనాల దీర్ఘకాలిక ప్రభావాల వల్ల గ్రామీణ సెంటిమెంట్‌ల మెరుగుదలకు ఆటంకం కలిగించాయి.

# డిజిటల్ చెల్లింపులతో జాగ్రత్త




భారత్‌లో డిజిటల్ స్కాంలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా, డిజిటల్ చెల్లింపుల విషయంలో ఇవి మరీ ఎక్కువవుతున్నాయి. యుపిఐ చెల్లింపులు వచ్చిన తర్వాత ప్రజలు వీటి మీద అధికంగా ఆధారపడుతున్నారు. అయితే, ఈ అప్లికేషన్ల ద్వారా జరిపే యుపిఐ చెల్లింపులు వాటిని వినియోగించేవారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నాయి. వీటి ద్వారా వినియోగదారుల ఫోన్ నెంబర్లు బహిర్గతమయ్యే ప్రమాదమున్నదనీ, మరీ ముఖ్యంగా, మహిళలు, యువతులు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ఇటీవల ఒక బెంగళూరు యువతికి ఎదురైన అనుభవమే ప్రత్యక్ష ఉదాహరణ. ఐటీ నగరమైన బెంగళూరుకు చెందిన సదరు యువతి యూపీఐ ఐడీ ద్వారా తనకు ఒక వ్యక్తి నుంచి ఎదురైన వేధింపుల ఘటనను సామాజిక మాధ్యమంలో పంచుకున్నది.
ఒక ఏడాది క్రితం తన యూపీఐ ఐడీతో పాటు గూగుల్‌పే స్కానర్‌తో ఒక ట్వీట్‌ను అప్‌లోడ్ చేసింది. అయితే, ఆ యూపీఐ ఐడీ ద్వారా ఒక 44 ఏండ్ల వ్యక్తి ఆమె నెంబర్‌ను పొందాడు. ఇక అప్పటి నుంచి సదరు యువతికి డబ్బు, సందేశాలతో పాటు అతని నగ్న చిత్రాలనూ పంపటం ప్రారంభించాడు. ఈ విషయాన్ని బాధిత యువతి ట్వీట్‌లో వెల్లడించింది. తన బాధను పంచుకున్నది. తనను వేధిస్తున్న వ్యక్తిని ఎన్ని సార్లు బ్లాక్ చేస్తున్నా.. కొత్త ఖాతాను తెరచి మరీ తనకు సందేశాలను పంపుతున్నాడని వాపోయింది. ఆ వ్యక్తి ఫోటో, పేరు, ఫోన్ నెంబర్, ఆయన నివాసం ఉండే ప్రాంతం వంటి వివరాలను షేర్ చేసింది. అయితే, ఇది ఒక్క ఘటనే కాదనీ, దేశవ్యాప్తంగా డిజిటల్ మార్కెట్ ద్వారా ఎందరో యువతులు, మహిళలు ఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటున్నారని సామాజికవేత్తలు చెప్తున్నారు. 2016లో దేశంలో అందుబాటులోకి వచ్చిన యూపీఐ చెల్లింపులు.. క్రమక్రమంగా వేగం పుంజుకున్నాయి. ప్రజలు వీటి మీద ఆధారపడటం ఎక్కువైంది. దీంతో ప్రత్యక్ష నగదు చెల్లింపులకు దూరమైన ప్రజలు.. డిజిటల్ సౌకర్యానికి అలవాటు పడిపోయారు. అయితే, ఇదే వారిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

# హైదరాబాద్‌లో అహెడ్ కార్యాలయం



క్లౌడ్, డేటా, ఇంజనీరింగ్ సొల్యూషన్స్ కంపెనీ అహెడ్.. హైదరాబాద్‌కు తన కార్యకలాపాలు విస్తరించింది. గత ఏడాది గురుగ్రామ్‌లో డెలివరీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన కంపెనీ తాజాగా హైదరాబాద్‌కు కార్యకలాపాలు విస్తరించిందని అహెడ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఎండీ ప్రవీణ్ గ్రోవర్ తెలిపారు. ప్రధానంగా బడా క్లయింట్స్‌కు సేవలందించే ఉద్దేశంతో పాటు భారత్‌లో వ్యూహాత్మకంగా వృద్ధి అవకాశాలను చేజిక్కించుకునేందుకు ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా వచ్చే ఏడాది చివరి నాటికల్లా మరో 500 మంది ఉద్యోగులను నియమించుకోనున్నట్లు ఆయన తెలిపారు
. ప్రస్తుతం హైదరాబాద్ సెంటర్‌లో 250 మంది ఉద్యోగులుండగా గురుగ్రామ్‌లో 400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు గ్రోవర్ వెల్లడించారు. ఇన్నోవేటివ్, సస్టేనబుల్ లగేజ్ బ్రాండ్ అప్పర్‌కేస్.. సిరీస్ బీ రౌండ్‌లో భాగంగా 90 లక్షల డాలర్లు (సుమారు రూ. 75 కోట్లు) సమీకరించింది. గ్లోబల్ వెంచర్ క్యాపిటల్ సంస్థ యాక్సెల్ నుంచి ఈ మొత్తాలను సమీకరించినట్లు వెల్లడించింది. వచ్చే మూడేళ్లలో రూ. 500 కోట్ల రెవెన్యూతో పాటు 250 ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్‌ను ఏర్పాటు చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. వ్యాపారుల కోసం యాక్సిస్ బ్యాంక్..
నియో ఫర్ మర్చంట్స్ పేరుతో వన్ స్టాప్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. వీసా, మింట్‌ఓక్‌తో కలిసి ఈ సమగ్ర మొబైల్ అప్లికేషన్ సేవలను తీసుకువచ్చింది. వ్యాపారులు ఈ మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు, లావాదేవీల నివేదికలు. సర్వీస్ రిక్వెస్ట్ వంటి వాటిని చేసుకునే వీలుంది.

# మార్కెట్లోకి ఆడి సరికొత్త క్యూ8

ఆడి ఇండియా మార్కెట్లోకి సరికొత్త ఆడి క్యూ8 విడుదల చేసింది. ఈ కారు ప్రారంభ ధర రూ. 1,17,49,000 (ఎక్స్‌షోరూమ్). 3.0 లీటర్ టీఎఫ్ఎస్ఐ ఇంజన్‌తో కూడిన ఈ కారు కేవలం 5.6 సెకన్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. ఆర్21 గ్రాఫైట్ గ్రే అల్లాయ్ వీల్స్, 360 డిగ్రీ వ్యూ కెమెరా, 4–జోన్ క్లైమెట్ కంట్రోల్ సిస్టమ్‌తో కూడిన ఈ కారు నాలుగు రంగుల్లో అందుబాటులో ఉంటుంది.
ఈ ఏడాది పండగ సీజన్‌లో కంపెనీ విక్రయాలు 50 వేల మార్కును అధిగమిస్తాయని అంచనా వేస్తున్నట్లు ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ థిల్లాన్ వెల్లడించారు. జూ హీరో మోటోకార్ప్ మార్కెట్లోకి సరికొత్త హీరో గ్లామర్ 2024ను తీసుకువచ్చింది. ఆల్ న్యూ కలర్ ట్రిమ్, బ్లాక్ మెటాలిక్ సిల్వర్‌తో కూడిన ఈ బైక్‌ను కంపెనీ బ్రాండ్ అంబాసిడర్ రామ్ చరణ్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రంజివిజిత్ సింగ్ విడుదల చేశారు. రెండు వేరియంట్స్ డ్రమ్, డిస్క్‌తో అందుబాటులో ఉండనున్న ఈ బైక్ ధరలు వరుసగా రూ. 83,598, రూ. 87,598 (ఢిల్లీ ఎక్స్‌షోరూమ్)గా ఉన్నాయి. టీవీఎస్ మోటార్ కంపెనీ.. ఆల్ న్యూ టీవీఎస్ జుపీటర్ 110 స్కూటర్‌ను విడుదల చేసింది. నెక్ట్స్ జెనరేషన్ లైట్‌వెయిట్ కాంపాక్ట్ ఫ్యూచరిస్టిక్ హై–పెర్‌ఫార్మెన్స్ ఇంజన్, ఐజీఓ అసిస్ట్, డబుల్ హెల్మెట్ స్పేస్‌తో ఈ స్కూటర్‌ను తీసుకువచ్చింది. 113.3 సీసీ, సింగిల్ సిలిండర్, 4 స్ట్రోక్ ఇంజన్ ఈ స్కూటర్ ప్రత్యేకతలు. డ్రమ్, డ్రమ్ అల్లాయ్, డ్రమ్ ఎస్ఎక్స్‌సీ, డిస్క్ ఎస్ఎక్స్‌సీ వేరియంట్లలో అందుబాటులో ఉండనున్న జుపీటర్ 110 ప్రారంభ ధర రూ. 73,700.

# ఐదేళ్లలో బంగారం రుణ మార్కెట్ రూ.14.19 లక్షల కోట్లకు



దేశంలో బంగారం రుణాల సంఘటిత మార్కెట్ సైజు ఐదేళ్లలో రెట్టింపు కానుందని పీడబ్ల్యూసీ ఇండియా తాజా నివేదిక వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2023–24)లో సంఘటిత గోల్డ్ లోన్ మార్కెట్ గణనీయ వృద్ధితో రూ. 7.1 లక్షల కోట్ల స్థాయికి చేరుకుందని నివేదిక వెల్లడించింది.
తదుపరి ఐదేళ్లలో (2028–29 ఆర్థిక సంవత్సరం నాటికి) ఈ మార్కెట్ 14.85 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధి (సీఏజీఆర్)తో రూ. 14.19 లక్షల కోట్ల స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేసింది. భారతీయులకు బంగారంపై మోజు ఎక్కువే. దేశీయ కుటుంబాలు దాదాపు రూ. 126 లక్షల కోట్ల విలువ చేసే 25,000 టన్నుల బంగారాన్ని కలిగి ఉంటాయని పీడబ్ల్యూసీ తన నివేదికలో ప్రస్తావించింది. కాగా, లోన్ టు వాల్యూ (ఎల్‌టీవీ) నిష్పత్తి, తాకట్టులో ఉన్న బంగారం వేలం తదితర అంశాలకు సంబంధించి ఆర్‌బీఐ కఠిన నిబంధనల కారణంగా వచ్చే రేండేళ్లు గోల్డ్ లోన్ మార్కెట్ వృద్ధి అంతంత మాత్రంగానే ఉండవచ్చని అభిప్రాయపడింది. గోల్డ్ లోన్ మార్కెట్లో దక్షిణ భారతానిదే మెజారిటీ వాటా అని, మొత్తం పసిడి రుణ బకాయిల్లో 79.1 శాతం వాటా కలిగి ఉందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది.

# 156 రకాల ఔషధాల పై కేంద్రం నిషేధం



రోగులకు ముప్పుతెచ్చే అవకాశం ఉందనే కారణంతో కేంద్ర ప్రభుత్వం 156 రకాల ఔషధాలను నిషేధించింది. వీటిని ప్రధానంగా జ్వరం, జలుబు, నొప్పులు, ఎలర్జీలకు మందులుగా వాడుతుంటారు. స్థిర మోతాదులో రెండు, అంతకంటే ఎక్కువ క్రియాశీల ఔషధ పదార్థాలను కలిపి వాడే మందులను (కాంబినేషన్ డ్రగ్స్‌ను) కాక్‌టెయిల్ డ్రగ్స్ అని కూడా వ్యవహరిస్తారు. ఎసెక్లోఫెనాక్ 500 ఎంజీ ం పారాసెటమాల్ 125 ఎంజీ మాత్రలను, మెఫెనమిక్ యాసిడ్ ం పారాసెటమాల్ ఇంజెక్షన్, సెట్రిజెన్ హెచ్‌సీఎల్ం పారాసెటమాల్ం ఫినైలెఫ్రైన్ హెచ్‌సీఎల్, లెవొసెట్రిజిన్ం ఫినైలెఫ్రైన్ హెచ్‌సీఎల్ం పారాసెటమాల్ వంటివి నిషేధిత మందుల జాబితాలో ఉన్నాయి. ఈ మేరకు ఈ నెల 12న నోటిఫికేషన్ విడుదలైంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మందులు ఉండగా ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్‌డీసీ) ఔషధాలను వాడటం ప్రమాదాన్ని ఆహ్వానించడమే అవుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# మహిళలకు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలి



ముంబయి : మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో చోటు చేసుకున్న ఘటనపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు ఒక సమాజంగా మనం ఎటు వెళ్తున్నామో ఆలోచించేలా చేస్తున్నాయన్నారు. మహిళలకు ఒక భద్రత వాతావరణాన్ని కల్పింటం కోసం ఏ చర్యలు తీసుకోవాలన్నదానిపై అన్ని ప్రభుత్వాలు, పార్టీలు మేధోమథనం చేయాల్సినవసరం ఉన్నదన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. " పశ్చిమబెంగాల్, యూపీ, బీహార్‌ల తర్వాత, మహారాష్ట్రలో బాలికలపై నేరాలు.. ఒక సమాజంగా మనం ఎటువైపు వెళ్తున్నామని ఆలోచింప చేసేలా ఉన్నాయి. బద్లాపూర్‌లో అమాయకపు బాలికలపై నేరం జరిగిన తర్వాత, ప్రజలు వీధుల్లోకి వచ్చి న్యాయం కోసం డిమాండ్ చేసే వరకూ అటువైపు ఒక్క అడుగూ పడలేదు. ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయటానికి కూడా మనం ఆందోళన చేయాలా? కనీసం పోలీసు స్టేషన్‌కు వెళ్లటం కూడా బాధితులకు ఎందుకు కష్టమవుతున్నది" అని రాహుల్ ప్రశ్నించారు. న్యాయం కల్పించటానికి బదులు నేరాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలే ఎక్కువగా జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో మహిళలు, బలహీన వర్గాలకు చెందినవారే ఎక్కువ బాధితులుగా ఉన్నారని పేర్కొన్నారు. "ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవటం బాధితులను నిరుత్సాహపర్చటమేగాక, నేరస్తులను ప్రోత్సహిస్తుంది. న్యాయం పొందటం ప్రతి పౌరుడి హక్కు" అని ఆయన వివరించారు. బద్లాపూర్ ఘటన మహారాష్ట్రను తీవ్రంగా కుదిపేస్తున్నది. ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్న ఆ రాష్ట్రంలో ఈ ఘటన రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారి తీస్తున్నది. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి ఇది తీవ్ర ఇబ్బందికరంగా మారింది. కాగా, ఈ ఘటనపై కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన(యూబీటీ)ల మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమి 24న బంద్‌కు పిలుపునిచ్చింది.

# కీచకులకు కఠినశిక్షలు విధించాలి

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. 'దేశవ్యాప్తంగా రోజుకు దాదాపు 90 అత్యాచార ఘటనలు జరుగుతుండటం భయానక పరిస్థితిని సూచిస్తోంది. ఈ దురాగతాలకు ముగింపు పలకడం ద్వారా మహిళలు తాము సురక్షితంగా, భద్రంగా ఉన్నామని భావించేలా చేయడం మనందరి కర్తవ్యం. నేరగాళ్లకు కఠిన శిక్షలు విధించేలా చట్టం తీసుకురావాలి. సత్వర విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక కోర్టుల ఏర్పాటును ప్రతిపాదిత చట్టంలో చేర్చాలి. 15 రోజుల్లో విచారణ పూర్తి చేయాలి" అని లేఖలో వివరించారు. అత్యాచార కేసుల్లో దోషులకు సత్వరమే శిక్షలుపడేలా చట్టాలు రావాలని తృణమూల్ నేత, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ



అభిప్రాయపడ్డారు. కేసు దాఖలైనప్పటి నుంచి 50 రోజుల్లోపే తీర్పులు వచ్చేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలి హత్యాచారానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్న సమయంలోనే దేశవ్యాప్తంగా 900 అత్యాచార ఘటనలు నమోదయ్యాయని గురువారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తెలిపారు. జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. హత్యాచారం ముందు రోజు నిందితుడు ఆస్పత్రిలో స్వేచ్ఛగా తిరుగుతూ బాధిత వైద్యురాలిని గమనించిన దృశ్యాలు సీసీటీవీలో బయటపడ్డాయి. ఈ కేసులో సామూహిక హత్యాచారం జరిగిందని ఆరోపణలు వస్తున్న వేళ డీఎన్ఏ నివేదిక కీలకంగా మారింది. నివేదిక వచ్చిన తర్వాత ఈ దారుణంలో ఎంతమంది ప్రమేయం ఉందో తేలుతుందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. నమూనాలను సీబీఐకి చెందిన సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ పరీక్షిస్తోంది. త్వరలోనే నివేదిక అందుబాటులోకి రానుంది.

# 'తమిళగ వెట్రి కళగం 'కొత్త జెండా ఆవిష్కరించిన తమిళనటుడు విజయ్



చెన్నై: ప్రముఖ తమిళ కథానాయకుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'తమిళగ వెట్రి కళగం ' పేరుతో ఈ ఏడాది ఆయన కొత్త పార్టీని ఏర్పాటుచేశారు. తాజాగా ఆ పార్టీకి సంబంధించి జెండాను ఆవిష్కరించారు. చెన్నైలో తన పార్టీ కార్యాలయంలో విజరు ఈ జెండాను ఎగురవేశారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై మధ్యలో వాగాయి పువ్వుకు రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. తమిళ సంప్రదాయం ప్రకారం ఈ పువ్వును విజయానికి గుర్తుగా అభివర్ణిస్తారు. జెండాతో పాటు పార్టీ గీతాన్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తల్లిదండ్రులతో పాటు మద్దతుదారులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి విజరు ప్రతిజ్ఞ చేశారు. "మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అసంఖ్యాక సైనికులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. కులం, మతం, లింగం, ప్రాంతం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. ప్రజలకు అవగాహన కల్పించి అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం'' అని విజరు ప్రతినబూనారు. మరో రెండేండ్లలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామాలు కీలకంగా మారాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో విజరు రాజకీయ పార్టీని ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయబోనని ముందే స్పష్టం చేసిన ఆయన.. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామన్న విజరు.. తాజాగా పార్టీ జెండా, ఎజెండాను ఆవిష్కరించారు. అయితే, వచ్చే ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేదా పొత్తులకు ముందుకొస్తారా? అనేది ఇంకా స్పష్టత రాలేదు.

# రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ : హర్యానా-ఢిల్లీ సరిహద్దు శంభూ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హర్యానా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయాలను వెల్లడించింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో ఈ నెల 12న సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో ఢిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించింది.

# మాజీ ప్రధాని షేక్ హసీనా పై ... 40 హత్య కేసులు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా.. తిరుగుబాటు తర్వాత ఆమె భారత్ లో ఆశ్రయం పొందారు. ఈ పరిణామాల అనంతరం నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో బంగ్లా లో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. అయితే ఈ నూతన ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు వారి మాజీ మంత్రి వర్గ సభ్యులు, పోలీస్ ఉన్నతాధికారులతో సహా అందరిపైనా కేసులు నమోదు అవుతున్నాయి. ఇప్పటివరకు అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా పై 40 హత్య కేసులు నమోదయ్యాయి. ఇవి మాత్రమే కాకుండా ఆమెపై మారణ హోమం, మానవత్వం నేరాలకు సంబంధించి 7 కేసులు నమోదయ్యాయి. హసీనా, ఆమె మాజీ మంత్రివర్గ సభ్యులు, పోలీస్ ఉన్నతాధికారులపైనా కనీసం ఐదు హత్య కేసులు గురువారం నమోదైనట్లు సమాచారం. బంగ్లా డైలీ స్టార్ వార్తాపత్రిక కథనం ప్రకారం.. షేక్ హసీనా, ఆమె మాజీ సహాయకులపై ఐదు కేసులలో మూడు ఢాకాలో, రెండు కేసులు నార్సింగి, బోగురాలలో నమోదైనట్లు తెలుస్తోంది.

# ట్రంప్ విధానాలపై విరుచుకుపడ్డ కమలా హ్యారిస్

రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై ఉపాధ్యక్షురాలు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ విరుచుకు పడ్డారు. ట్రంప్ అనుసరిస్తానన్న విధానాలన్నీ దేశాన్ని వెనక్కి తీసుకెళ్తాయని విమర్శించారు. డెమొక్రటిక్ నేషనల్ కన్వెన్షన్ చివరి రోజున కమలా నామినేషన్ అంగీకరించారు. ఆ తర్వాత ప్రసంగించారు. ఈ ఎన్నికలు దేశచరిత్రలో చాలా ముఖ్యమైనవని పేర్కొన్నారు. ట్రంప్ అధికారంలోకి వస్తే.. ఇష్టారీతితన వ్యవహరిస్తారని మండిప్డడారు. ఆయన నిబద్ధతలేని వ్యక్తి అని.. ట్రంప్ ని వైట్ హౌజ్ లోకి పంపితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. 2020 ఎన్నికల తర్వతా జరిగిన దాడులను గుర్తిచేశారు. క్యాపిటల్ హిల్ పైనే దాడి చేసేలా ట్రంప్ రెచ్చగొట్టారని మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే ఘర్షణలను నిలువరించాలని కోరినా.. ఆయన మాత్రం వాటికి మరింత ఆజ్యం పోశారని పేర్కొన్నారు. తాను మాత్రం అలా చేయబోనని.. శాంతియుతంగా అధికార బదిలీకి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే అమెరికా వలస విధానంలో మార్పులు చేస్తారని కమలా హ్యారిస్ అన్నారు. ఉక్రెయిన్ సహా నాటో కూటమి దేశాలకు అండగా ఉంటామని వెల్లడించారు. గాజాలో యుద్ధాన్ని ముగించాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అశాంతితో పోరాడాలని స్పష్టం చేశారు. 21వ శతాబ్దంలోనే అమెరికాను ఉన్నత స్థానంలో నిలుపుతానని హామీ ఇచ్చారు. చైనాను పోటీలో లేకుండానే చేస్తామన్నారు. ప్రపంచ దేశాలకు అమెరికానే నాయకత్వం వహించేలా.. బలోపేతంగా మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

# భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బ్రిటన్ యూట్యూబర్

భారత్ దేశంపై జాత్యాహంకార వ్యాఖ్యలు చేసిన బ్రిటన్ యూట్యూబర్ మైల్స్ రూట్ లెడ్జ్ పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. భారత్‌తో పాటు పలు దేశాల గురించి ప్రస్తావిస్తూ తీవ్ర పదజాలం వాడాడు. చిన్నపాటి ఉల్లంఘనకు పాల్పడినా ఆ దేశాలపై అణుబాంబులు వేస్తామంటూ చెత్తవాగుడు వాగాడు. ఇప్పుడు అదంతా జోక్ అని సోషల్ మీడియాతో తెలిపాడు. దీంతో నెటిజన్లు అతడిపై ఫైర్ అవుతున్నారు. "నేను బ్రిటన్ ప్రధానిని అయ్యాక.. మా దేశ ప్రయోజనాలకు ఆటంకం కలిగించే విదేశాలకు అణుబాంబులతోనే సమాధానం చెప్తానని హెచ్చరిస్తాను. తీవ్ర ఘటనలు జరిగే దాకా చూడను. చిన్నపాటి ఉల్లంఘనలకే ఆ దేశాలపై అణ్వస్త్రాలు ప్రయోగిస్తాను" అని సోషల్ మీడియా ఎక్స్ లో తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. ఆ విదేశాల జాబితాలో భారత్ పేరును కూడా పేర్కొన్నాడు. భారతదేశం అంటే ఇష్టం లేదని.. జాత్యాహంకార వ్యాఖ్యలు చేశారు." మీరు నమ్మినా, నమ్మకపోయినా.. నాకు భారతదేశం అంటే ఇష్టం లేదు. అలాగే నేను ఒక వ్యక్తి భారతీయుడు ఔనా కాదా అనిని గ్రహించగలను'' అని ఎక్స్ లో చెప్పుకొచ్చాడు. దాంతో అతడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. బ్రిటన్‌కు చెందిన



మైల్స్ రూట్‌లెడ్జ్.. సంక్షోభం నెలకొన్న ప్రాంతాల్లోనే పర్యటిస్తాడు. విపత్తు సమయంలో ఆయా దేశాల ప్రజలు ఎలాంటి జీవన స్థితిగతుల్లో ఉన్నారో చూసి తన అనుభవాలను సోషల్ మీడియాలో చెబుతాడు. 2021, ఆగస్టు 15న అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్నప్పుడు మైల్స్ అఫ్గాన్ వెళ్లాడు.బ్రిటన్ ప్రభుత్వం హెచ్చరికలు ఖాతరు చేయకుండా అఫ్గాన్ వెళ్లాడు. తర్వాత అక్కడ చిక్కుకుపోయిన అతడిని ఆగస్టు 17న బ్రిటన్ ఆర్మీ తరలించింది. బురా? ధరించి ఆ దేశం నుంచి బయటపడ్డాడు. అలాగే అఫ్గాన్ లో ఎదురైన అనుభవాలపై పుస్తకాన్ని కూడా రాశాడు. మైల్స్.. ఒక్క అఫ్గాన్ కే కాదు.. కజకిస్థాన్, ఉగాండా, కెన్యా, దక్షిణ సూడాన్, ఉక్రెయిన్, బ్రెజిల్ సహా ఇలా సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన ప్రదేశాలకు కూడా వెళ్లాడు.

# తల్లితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న కమలాహ్యారిస్



కమలా హ్యారిస్ డెమొక్రటిక్ అభ్యర్థిగా నామినేషన్ స్వీకరించిన తర్వాత తల్లిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "మనమేంటో చెప్పొద్దు.. చేసి చూపించాలి' అని తల్లి డా. శ్యామలా గోపాలన్ హ్యారిస్ చెప్పిన మాటలే తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. తన తల్లి జీవిత ప్రయాణం నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని గుర్తుచేశారు. అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా స్వీకరిస్తూ డెమొక్రటిక్ పార్టీ నేషనల్ కన్వెన్షన్ లో కమలా హ్యారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'రొమ్ము క్యాన్సర్ ను నయం చేసే సైంటిస్టు కావాలని మా అమ్మ కల. అదే లక్ష్యంతో 19 ఏళ్ల వయసులో సప్తసముద్రాలు దాటి భారత్ నుంచి కాలిఫోర్నియాకు వచ్చింది. చదువు పూర్తయిన తర్వాత ఆమె తిరిగి ఇంటికెళ్లి పెళ్లి చేసుకోవాల్సింది. కానీ, తలరాత మాత్రం వేరేగా ఉంది. జమైకాకు చెందిన డొనాల్డ్ హ్యారిస్ తో మా అమ్మకు పరిచయం ఏర్పడి.. అది ప్రేమగా మారింది. వారిద్దరూ పెళ్లి చేసుకున్నారు. తన జీవితం, భవిష్యత్తుపై మా అమ్మ ఎప్పుడూ సొంత నిర్ణయాలే తీసుకునేది. నన్ను, చెల్లి మాయను కూడా అలాగే తీర్చిదిద్దింది" అని కమలా తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు."అన్యాయం గురించి ఫిర్యాదు చేయడం కాదు.. చేతనైతే అలా జరకుండా ఏదైనా చేయాలి అని మా తల్లి నేర్పింది. ఏపనిని సగంలో పూర్తి చేయొద్దని సూచించింది. మా అమ్మను రోజూ మిస్ అవుతూంటా. ఇప్పుడు ఇంకా ఎక్కువగా గుర్తొస్తున్నారు. ఆమె పైనుంచి నన్ను చూస్తూ నవ్వుతూ ఉంటారని ఆశిస్తున్నా" అని కమలాహారిస్ ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. "అందరూ వర్కింగ్ పేరెంట్స్ లానే మా అమ్మ కూడా మమ్మల్ని పెంచేందుకు చాలా కష్టపడ్డారు. రక్తసంబంధం ద్వారా కాదు.. ప్రేమ ద్వారానే కుటుంబం ఏర్పడుతుందని ఆమె నిరూపించారు" అని హ్యారిస్ తెలిపారు.

# మానసిక ఒత్తిడిలో డాక్టర్లు

న్యూఢిల్లీ : చికిత్సలతో ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాన్ని రక్షించే వైద్యులు మానసిక ఒత్తిడులతో ఇబ్బందులు ఎందుకొంటున్నారు. ముఖ్యంగా మహిళా వైద్యులు మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని, వివక్ష, లైంగిక వేధింపులకు కూడా గురవుతున్నారని పలు సంస్థలు తమ నివేదికల ద్వారా తెలుపుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడిని తట్టుకోలేక చివరికి బలవన్మరణానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాయి. సాధారణ ప్రజలతో పోలిస్తే మహిళా వైద్యుల్లో ఆత్మహత్యలు 76 శాతం అధికంగా ఉన్నాయని గుర్తు చేశాయి. ఆత్మహత్యల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, మహిళా వైద్యులకు అండగా నిలిచి వారికి మద్దతు ఇవ్వాలని సూచించాయి. వియన్నా యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు




20 దేశాలకు సంబంధించిన సమాచారాన్ని అధ్యయనం చేశారు. దీనిని బీఎంకే జర్నల్‌లో ప్రచురించారు. మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడకుండా తోటి వైద్య సమాజం తక్షణ చర్యలు చేపట్టాలని అధ్యయనం సూచించింది. 1960 నుండి ఈ సంవత్సరం వరకూ ఆత్మహత్య చేసుకున్న మహిళా వైద్యుల సమాచారాన్ని అది విశ్లేషించింది.

మొత్తంగా చూస్తే వైద్యుల్లో ఆత్మహత్యల రేటు తగ్గుతున్నప్పటికీ మహిళా వైద్య సిబ్బందిలో ఈ ముప్పు అధికంగా ఉన్నదని, సాధారణ ప్రజలతో పోలిస్తే 76 శాతం ఎక్కువగా మహిళా వైద్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్థలు జరిపిన 39 అధ్యయనాలను వారు విశ్లేషించారు. సాధారణ ప్రజలతో పోలిస్తే పురుష వైద్యుల్లో ఆత్మహత్యలు పెరగనప్పటికీ అదే విధమైన సామాజిక ఆర్థిక హోదా కలిగిన ఇతర నిపుణులతో పోలిస్తే మాత్రం ఎక్కువగానే ఉన్నాయి. వైద్య సిబ్బందిలో మానసిక ఆరోగ్య సంక్షోభం కొనసాగుతోందని అధ్యయనం తెలిపింది. ముఖ్యంగా ఇటీవలి కోవిడ్ మహమ్మారి విసిరిన సవాళ్లు వారి మానసిక ఆరోగ్యంపై బాగా ప్రభావం చూపాయి. కోవిడ్ కారణంగా వైద్య సిబ్బంది నిరాశలో కూరుకుపోయారు. అనేక అవమానాలు చవిచూశారు. చివరికి పలువురు బలవన్మరణాలకు పాల్పడ్డారు.



# ఆరోగ్యం

# మచ్చలేని చర్మం పొందడానికి ఎర్రచందనం ఏ విధంగా ఉపయోగపడుతుంది?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన దైనందిన జీవితంలో వివిధ రకాల చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నాము. పొడి చర్మం, మోటిమలు లేదా మచ్చలు, పిగ్మెంటేషన్ మొదలైన కొన్ని సాధారణ సమస్యలు, మనకు చాలా ఇబ్బంది కలిగిస్తుంటాయి. ఫలితంగా, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాయని భావించి, మార్కెట్లో అందుబాటులో ఉన్న ప్రతి ఉత్పత్తిని ప్రయత్నించి భంగపడతాము. వీటిలో ఏ ఉత్పత్తి సహజమైనది, సురక్షితమైనది మరియు వ్యయాన్ని తగ్గించేవి కావు. ఆఖరికి ఇవి ఏ సమస్యను సహజాంగా నివారించలేవు.ఎర్ర చందనం చర్మానికి ఏ విధంగా ప్రయోజనాలను చేకూరుస్తుంది?రక్త చందనంగా కూడా పిలిచే ఎర్ర చందనం అనేది మన పూర్వీకులు తమ దైనందిన సౌందర్య సంరక్షణకు ఉపయోగించిన ఒక ఆయుర్వేద మూలిక. దీనిని పేస్ట్ రూపంలో లేదా పొడి రూపంలో ఉపయోగించవచ్చు. సాధారణ గంధంతో పోలిస్తే ఎర్ర చందనం కొంత మూతకగా ఉంటుంది. ఇది ఏ రకమైన చర్మం కలిగినవారికైనా సమర్ధవంతంగా పనిచేస్తుంది. ఇది మేనిఛాయను సమతులం చేసి, మచ్చలు మరియు పిగ్మెంటేషన్లను తొలగిస్తుంది. అంతేకాకుండా, ఎర్ర చందనంను తరచూ ఉపయోగిస్తే చర్మం కమలకుండా, తాజాగా ఉంటుంది.సమస్యలు లేని చర్మం కోసం ఎర్ర చందనంను ఎలా ఉపయోగించాలో చూద్దాం.మచ్చలేని చర్మం పొందడానికి ఎర్రచందనం ఏ విధంగా ఉపయోగపడుతుంది? 1. రోజ్ వాటర్ మరియు ఎర్ర చందనం ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి1 టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్1 స్పూన్ తేనెపసుపు ఒక చిటికెడుతయారీ విధానం:ఈ మాస్కులోని చల్లదనాన్నిచ్చే గుణం ఉన్నందున, మోటిమలు మరియు మచ్చలు చికిత్సలో మీకు సహాయపడుతుంది. ఎర్ర చందనం పొడిని మరియు రోజ్ వాటర్ తో కలపండి. దానిలో తేనె, పసుపు వేసి బాగా కలపాలి. మీకు పసుపు అంటే అలెర్జీ అయితే, మీరు ఈ పదార్థాన్ని విడిచిపెట్టవచ్చు.ఈ మాస్కును, మీ ముఖం మీద లేదా ప్రభావిత ప్రాంతంలో రాసుకోండి. అది ఆరిపోయే వరకు ఆగి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తేడా మీరు గమనించేంత వరకు రోజూ దీనిని ఉపయోగించవచ్చు.2. నిమ్మ రసం మరియు ఎర్ర చందనం ప్యాక్కావలసిన పదార్థాలు1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడినిమ్మ రసం– కొన్ని చుక్కలుతయారీ విధానం:జిడ్డు చర్మం కలిగినవారికి ఈ మాస్కు బాగా పనిచేస్తుంది. ఇది చర్మం రంధ్రాలను బిగుతుగా చేసి, చర్మంపై సీబం ఉత్పత్తిని నియంత్రిస్తుంది.మీరు చేయవలసినదల్లా, ఎర్ర చందనం పొడి మరియు నిమ్మ రసం కలిపి ఒక మృదువైన పేస్ట్ తయారుచేయాలి. దీనిని శుభ్రపరచుకున్న ముఖంపై రాసుకుని, 15-20 నిముషాల పాటు వదిలివేయాలి. బాగా ఆరిన తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. నిమ్మ రసం ఆమ్ల లక్షణాలను కలిగి ఉండటం వలన మీ చర్మం పొడిగా మారుతుంది. కనుక ముఖం కడుక్కున్నాక, జిడ్డు చర్మం వారికి సరిపడే మాయిశ్చరైజర్ ను రాసుకోండి. 3. బొప్పాయి మరియు ఎర్ర చందనం ప్యాక్వలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడ్పి ముగ్గిన బొప్పాయితయారీ విధానం:మృతచర్మకణాలను తొలగించడం ద్వారా చర్మం మెరిపించే లక్షణాలను బొప్పాయి మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్ కలిగి ఉంది. చివరకు మీ చర్మం తాజాగా మరియు ఆరోగ్యకరంగా కనిపిస్తుంది.మొదట, బొప్పాయిని చిన్న ముక్కలుగా కట్ చేసి, పేస్ట్ చేయండి. ఎర్ర చందనం పొడికి, 2 టేబుల్ స్పూన్లు బొప్పాయి పేస్ట్ జతచేయండి. రెండు పదార్థాలను బాగా కలపండి.మీ ముఖం మీద ఈ పేస్ట్ ను సమానంగా రాసుకుని, 2 నుండి 3 నిమిషాలు మృదువుగా మర్దన చేయండి. 20 నిముషాల పాటు ఆరనిచ్చి, సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. మీ చర్మాన్ని పునరుజ్జీవింప చేయడానికి వారానికి ఒకసారి ఈ మాస్కును ఉపయోగించండి.4. పెరుగు, పాలు మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి2 టేబుల్ స్పూన్లు పెరుగు2 టేబుల్ స్పూన్లు పాల్చు టేబుల్ స్పూన్ పసుపుతయారీ విధానం:మీ చర్మం మచ్చలు మరియు పిగ్మెంటేషన్ కలిగి ఉంటే, ఈ ప్యాక్ మీకు ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది

మరియు సమానమైన మేని ఛాయను ఇస్తుంది.ఒక గిన్నెలో, 1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడి, పెరుగు మరియు పాలు కలపాలి. మీకు అలెర్జీ లేనట్లయితే చిటికెడు పసుపును దీనికి కలపండి. దీన్ని మీ ముఖానికి రాసుకుని కొద్ది నిమిషాల పాటు ఆరనివ్వండి. తరువాత సాధారణ నీటిని ఉపయోగించి రుద్దుకుంటూ శుభ్రం చేసుకోవాలి. ముఖం కడుక్కున్నాక పొడిగా తుడుచుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం వారానికి ఒకసారి లేదా రెండుసార్లు ఈ పద్ధతిని పాటించండి. 5. దోసకాయ మరియు ఎర్ర చందనం పొడి ప్యాక్కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ ఎర్ర చందనం పొడ్పి దోసకాయతయారీ విధానం:దోసకాయలోని చల్లబరిచే లక్షణాలు, మీ చర్మం తాజాగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి ఉపయోగపడతాయి. ఎర్ర చందనం పొడిని దీనికి కలిపి ఉపయోగించినప్పుడు, అది సూర్యుని ప్రతాపం వలన కమిలిన చర్మాన్ని సహజస్థితికి తీసుకురావడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది.దోసకాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోయండి. దీనిని ఒక పేస్ట్ గా చేయండి. మీరు దోసకాయలను తురిమి కూడా రసంని తీసుకోవచ్చు. ఇప్పుడు ఎర్ర చందనం పొడికి, 2 టేబుల్ స్పూన్లు దోసకాయ రసం చేర్చి బాగా కలపాలి.దీన్ని మీ ముఖానికి రాసుకుని 15 నిముషాల పాటు ఆరవ్వండి. 15 నిముషాలు తరువాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోవాలి. మీరు తేడా గమనించే వరకు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించండి.

## మీ జీర్ణ సమస్యల నివారణకు గృహవైద్య చిట్కాలలో లవంగాలను ఎలా ఉపయోగించుకోవాలి?



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీరు నోటి దుర్వాసనతో బాధపడుతున్నప్పుడు ఏమి చేస్తారు? ఒక చూయింగ్ గమ్ నమలుతారు లేదా నోటిలో ఒక లవంగం వేసుకుంటారు, కదా! లవంగాలు మీ నోటి దుర్వాసనను తొలగించడమే కాక, మీ జీర్ణ మరియు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. అంతేకాక, పంటి నొప్పి నుండి కూడా ఉపశమనం ఇస్తుందని మీకు తెలుసా? ఈ వ్యాసం ద్వారా, లవంగాలు మన జీర్ణప్రక్రియకు ఏ విధంగా ప్రయోజనం చేకూరుస్తాయో తెలియజేస్తున్నాము.సాధారణంగా, లవంగాలను మసాలా ఆహారాలలో తేలికపాటి రుచిని చేర్చటానికి ఉపయోగిస్తారు, కానీ వీటికి అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయని తెలుసా!

లవంగాలలో ఉండే యాంటీ బాక్టీరియల్, యాంటిస్పోస్మోడిక్ మరియు ఎనస్థేటిక్ లక్షణాలు, జీర్ణవ్యవస్థలో కలిగే నొప్పులు నుండి ఉపశమనం కలుగజేస్తాయి. లవంగాలు జీర్ణాశయ వ్యవస్థలో తలెత్తే సమస్యలు పరిష్కరించడానికి సహజమైన గృహ నివారణగా పనిచేస్తాయి. ఎందుకంటే అవి జీర్ణవ్యవస్థలో తలెత్తే నొప్పిని, వాపును తగ్గించడం, మరియు ఇతర ఇన్ఫెక్షన్లతో పోరాడడం వంటి ప్రయోజనాలు కలిగిస్తాయి.లవంగ నూనె, లవంగ టీ లేదా కషాయాలను ఉపయోగించడం వలన వాంతులు, అపానవాయువు మరియు ఉదర అనారోగ్యం వలన కలిగే వికారం వంటివి నివారణ చేయబడతాయి. ఇవన్నీ లవంగాలలో ఉండే యూజనాల్ అనే సమ్మేళనం కారణంగా జరుగుతాయి .యుూజనాల్ యొుక్క లక్షణాలు:లవంగాలలోని సుగంధ పరిమళంకు యుూజనాల్ దోహదపడుతుంది. ఇది అద్భుతమైన యాంటిఆక్సిడెంట్ గా పనిచేసి కణాలలో వృద్ధాప్యం సంకేతాలను మరియు గుండెల్లో మంటను తగ్గిస్తుంది. యూజనాల్ ఒక గాఢమైన పసుపు రంగు ద్రవం. ఇది బాసిల్, బిర్యానీ ఆకులు, పసుపు, మరియు దాల్చిన చెక్క వంటి ఇతర సుగంధ ద్రవ్యాలలో కూడా ఉంటుంది.యూజనాల్ యొక్క ముఖ్య లక్షణాలు: అనస్థీషియా, యాంటాసిడ్, యాంటీ ఎండెమిక్, యాంటీఆక్సిడెంట్, యాంటివైరల్, యాంటిసెప్టిక్ మరియు గాస్ట్రోప్రొటెక్టివ్ మరియు గ్యాస్ట్రో-రీజెనరేటివ్ లక్షణాలని యుూజనాల్ కలిగి ఉంటుంది.మీ జీర్ణాశయాన్ని మెరుగుపర్చుకోడానికి గృహవైద్య చిట్కాలలో లవంగాలను ఎలా ఉపయోగించుకోవాలి.జీర్ణక్రియను మెరుగుపరిచుకోవడానికి లవంగాలను అనేక విధాలుగా ఉపయోగించుకోవచ్చు. కానీ, దానిని ఎలా వినియోగించుకోవాలనేది, ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత రుచి మరియు వారి సుగంధ సహన స్థాయిపై ఆధారపడి ఉంటుంది.మీ జీర్ణక్రియకు ఉపకరించే లవంగాలతో తయారు చేసిన సహజ నివారణల సమాచారం మీ కోసం.మీ జీర్ణ సమస్యల నివారణకు గృహవైద్య చిట్కాలలో లవంగాలను ఎలా ఉపయోగించుకోవాలి? 1. లవంగ టీక్లోవ్ టీ జీర్ణ వ్యవస్థను ప్రేరేపిస్తుంది మరియు జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పని చేయడానికి తగిన జారే గుణాన్ని ఇస్తుంది. ఇది రక్త ప్రవాహాన్ని పెంచడంలో సహాయపడుతుంది మరియు నోటిదుర్వాసనతో (హాలిటోసిస్) పోరాడుతుంది.నోటిదుర్వాసనకు అత్యంత సాధారణమైన కారణం జీర్ణ వ్యవస్థలోని సమస్యలే! లవంగ టీ నేరుగా మన జీర్ణవ్యవస్థలో ఉన్న బాక్టీరియాపై దాడి చేసి సమర్థవంతంగా జీర్ణసంబంధిత సమస్యలను నివారిస్తుంది. అంతేకాకుండా, మీ లవంగ టీ యొక్క సుగంధం, మీ నోటిలో ఉండే బ్యాక్టీరియాతో పోరాడి, మీ నోటిదుర్వాసనను పోగొడుతుంది.లవంగ టీ తయారు చేయడం ఎలా?: ముందుగా, లవంగాలను కొద్దిగా దంచి, ఒక కప్పు బాగా మరిగిన వేడి నీటిలో కలపండి. ప్రతిరోజూ ఉదయం మరియు రాత్రి ఈ టీని త్రాగాలి. 2. లవంగ తైలం:ఒక సీసాలో ఆలివ్ నూనె తీసుకుని, దానికి లవంగాలు కలపి, కొన్ని వారాల పాటు కదపకుండా ఉంచడం ద్వారా, లవంగ తైలం తయారు చేసుకోవచ్చు. మీరు వికారం మరియు వాంతులతో బాధపడుతున్నట్లయితే, మీరు ఒక గ్లాసుడు నీటిలో 3 చుక్కల లవంగ తైలం కలిపి తాగవచ్చు. 3. లవంగాలులవంగాలను నమలడం వలన, జీర్ణక్రియ కోసం అవసరమైన ద్రవాలు మరియు లాలాజల ఉత్పత్తి పెరుగుతాయి. మీరు కనుక వాటి రుచిని ఇష్టపడకపోతే, మీ భోజనం లేదా మీ మిఠాయిలలో కలిపి వాడండి.4. లవంగ కషాయం:లవంగ కషాయం జీర్ణప్రక్రియను ప్రేరేపిస్తుంది మరియు మలబద్దకంతో పోరాడుతుంది. దీనిని కూడా లవంగ టీ వలె తయారు చేస్తారు కానీ దంచకుండా లవంగాలను యధాతథంగా నీటిలో వేసి మరిగిస్తారు. లవంగాలను అధిక మోతాదులో వినియోగించినప్పుడు కలిగే దుష్ప్రబావాలు:నోటి ద్వారా తీసుకున్న లవంగాలు సాధారణంగా సురక్షితమే! చర్మానికి రాసుకోవడానికి కూడా లవంగ నూనె కూడా సురక్షితమే! కాని తరచుగా లవంగ నూనెను, చిగుళ్ళలో లేదా నోటిలో ఉపయోగించకూడదు. ఇది చిగుళ్ళు, చర్మం, పంటికి మరియు శ్లేష్మ పొరలకు హాని కలిగించవచ్చు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ వారి ప్రకారం, అధిక మోతాదులో లవంగాలు తీసుకున్నట్లయితే, తీవ్ర అలెర్జీ ప్రతిచర్యలు మరియు తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తాయి. మూత్రపిండాల లేదా కాలేయ రుగ్మతలతో బాధపడుతున్నవారు లేదా మూర్ఛ కలిగి ఉన్నవారు లవంగాలు తినడాన్ని నివారించాలి.

## ఉసిరికాయతో సాంబార్ ఎలా చేయాలో చూద్దాం...

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): ఉసిరికాయలో సి విటమిన్ అధికంగా ఉంటుంది. ఈ ఉసిరిలో క్యాల్షియం, పాస్ఫరస్, ఇనుము, విటమిన్ బి వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి నీరసం, అలసటను తగ్గిస్తాయి. ఇటువంటి ఉసిరికాయతో సాంబార్ ఎలా చేయాలో చూద్దాం.కావలసిన పదార్థాలు:ఉసిరికాయలు – ఆరుకందిపప్పు – 1 కప్పుపసుపు – 1 స్పూన్సాంబారుపొడి – 2 స్పూన్స్పచ్చిమిర్చి – 4ఇంగువ – చిటికెడుఉప్పు – తగినంతనూనె – 2 స్పూన్స్కొత్తిమీర తురుము – 2 స్పూన్స్ఎండుమిర్చి – 2ఆవాలు – 1 స్పూన్కరివేపాకు – 2 రెబ్బలుతయారీ విధానం:ముందుగా కందిపప్పును మెత్తగా ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉసిరికాయల్ని కడిగి ముక్కలుగా కోసి గింజలు తీసి మెత్తగా ఉడికించాక అందులోనే పసుపు, పచ్చిమిర్చి వేసి మెదపాలి. తరవాత ఈ ముద్దను ఉడికించిన కందిపప్పులో వేసి కలిపి తగినన్ని నీళ్లు పోసి, ఉప్పు, సాంబారుపొడి వేసి మరిగించుకోవాలి. ఇప్పుడు తాలింపు దినుసులతో పోపు చేసి సాంబారులో కలిపితే వేడివేడి ఉసిరి సాంబార్ రెడీ.

# గరం-మసాలా దినుసులు వాటి ఆరోగ్య ప్రయోజనాలు!

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): భారతీయులు వండే అనేక వంటకాలలో మసాలా మిక్స్గా గరం-మసాలాను ఉపయోగిస్తారు. గరం మసాలా అనేది కొత్తిమీర, యాలకులు, జీలకర్ర, దాల్చినచెక్క, ఆవాలు, లవంగం, సోపు, మిరియాల %డ% మెంతులు వంటి సుగంధ ద్రవ్యాల సమ్మేళనం. ఈ వ్యాసంలో, గరం మసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గూర్చి మీరు తెలుసుకుంటారు.

ప్రత్యేకించి ఇంట్లో తయారుచేసే గరం మసాలా – దుకాణాలలో కొన్న గరం మసాలా కంటే ఎక్కువ రుచిని అందిస్తుంది. మీ వ్యక్తిగత రుచి %డ% మీ నివాస ప్రాంతంలో లభించే సుగంధ ద్రవ్యాలపై ఆధారపడినందున గరం మసాలా తయారీకి సరైన పద్ధతి అంటూ ఏమీలేదు.ఆయుర్వేదం ప్రకారం, గరం మసాలా మన శరీరంలో వేడిని పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నదని ప్రత్యేకంగా పేరు పెట్టబడింది. సరైన మోతాదులో గరంమసాలాను కలిగి ఉండి మీకు బాగా వేడి చేసే ఆహారాలను నిర్ణీతలమైన మొత్తంలో తీసుకోవడం వల్ల అది మీ జీర్ణక్రియను సరిగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది.గరం మసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, మీరు మసాలలో వాడే దినుసుల వల్ల చేకూరే ఆరోగ్య ప్రయోజనాల ద్వారా చేకూరేవిగా ఉంటాయి.గరం-మసాలా దినుసులు %డ% వాటి ఆరోగ్య ప్రయోజనాలు ! 1. జీర్ణశక్తిని మెరుగుపయిస్తుంది :- గరం మసాలా శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది, తత్ఫలితంగా జీవక్రియను పెంచుతుంది. ఇది నెమ్మదించిన మీ జీర్ణ ప్రక్రియను నిరోధించడమే కాక శరీరంలో విష వ్యర్థాల నిర్మాణాన్ని కూడా అడ్డుకుంటుంది. అంతేకాకుండా ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది %డ% త్వరగా జీర్ణమయ్యే శక్తిని కూడా కలిగిస్తుంది. గరం మసాలాలో ఉండే లవంగాలు %డ% జీలకర్ర, అజీర్ణమును %డ% అసిడిటీని మీకు దూరంగా ఉంచుతుంది. జీర్ణాశయాన్ని మెరుగుపరచడంలో సహాయపడే మిరియాలు %డ% ఏలకులు గరంమసాలాలో వాడబడుతున్నాయి. 2. కొలెస్ట్రాల్ %డ% బ్లడ్ షుగర్ను తగ్గిస్తుంది :-గరం మసాలాలో ఉపయోగించే లవంగాలు, మిరియాలు, ఏలకులు %డ% దాల్చిన చెక్క వంటి పదార్థాలు శరీరంలో ఉన్న చెడ్డ కొలెస్ట్రాల్ (%ాణూ%) స్థాయిలను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క, టైప్ 2 మధుమేహం ఉన్నవారికి చాలా మంచిది, అలాగే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది %డ% గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది, వీటిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలను కూడా కలిగి ఉంది. కొత్తిమీర కూడా రక్తంలో కొలెస్ట్రాల్ %డ% చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది.3. మలబద్ధకమును నిరోధిస్తుంది :-గరం మసాలా చేకూర్చే ప్రయోజనాల్లో ఒకటి మిమ్మల్ని మలబద్ధకం నుండి బయట పడేయడం. గరం మసాలాని తీసుకోవటం వల్ల సమర్థవంతమైన జీర్ణక్రియకు దారి తీస్తుంది, అంతిమంగా శరీరంలోని వ్యర్థాలను బయటకు తొలగించడానికి దారితీస్తుంది.4. డయాబెటిస్తో పోరాడుతుంది :-గరం మసాలాలో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలుగచేసే దాల్చినచెక్కను కలిగి ఉంటుంది. ఈ మసాలా మధుమేహాన్ని సహజంగా నిర్మూలించేందుకు రక్తంలో ఉన్న చక్కెర స్థాయిలను సహజంగానే నియంత్రించే సామర్థ్యమును కలిగి ఉంది. అంతేకాకుండా, ఇది రక్తంలో ఉన్న చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి అవసరమైన ఇన్సులిన్ హార్మోన్ను మెరుగుపరుస్తుంది.5. వాపులతో పోరాడుతుంది :-గరం మసాలా పొడిలో జీలకర్ర అనేది చాలా ముఖ్యమైన పదార్థాలలో ఒకటి. ఇది జీర్ణశక్తిని పెంచి, మీ జీవక్రియను మెరుగుపరుస్తుంది %డ% మీ హృదయ స్పందన రేటును క్రమబద్ధీకరించే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీలకర్రలో ఐరన్ కూడా సమృద్ధిగా లభించడం వల్ల మీ రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. 6. జీవక్రియను పెంచుతుంది :-గరం మసాలాలోని ఉండే పదార్థాలలో ఫైటో న్యూట్రియెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఇది జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. శరీర జీవక్రియను బాగా మెరుగుపరచడంలో మిరియాలు సహాయపడతాయి. గరంమసాలాలో ఉన్న అన్ని పదార్థాలు శరీరంలో ఉన్న వివిధ అవయవాల పనితీరును వృద్ధి చేయడంలో కూడా బాధ్యతగా ఉంటాయి.7. నోటి దుర్వాసనను తొలగించి – దంతాలను బలపరుస్తుంది :-గరం మసాలాలో ఉన్న లవంగాలు మరియు ఏలకులు చెడ్డ శ్వాసతో పోరాడడంలో చాలా ప్రభావవంతమైనవి పనిచేస్తాయి. దంతక్షయం మరియు ఇతర పంటి సమస్యలకు వచ్చినప్పుడు లవంగాలు ఉత్తమంగా పనిచేస్తుంటాయి. లవంగాలలో కాల్షియం, విటమిన్లు %డ% ఒమేగా 6 కొవ్వు ఆమ్లాల వంటి అద్భుతమైన యాంటీ ఆక్సిడెంట్లకు మూలంగా ఉంది.8. కడుపు ఉబ్బరాన్ని నివారిస్తుంది :-గరం మసాలా జీర్ణశక్తిని పెంచుతుంది. కడుపు ఉబ్బరం, వికారం %డ% అపానవాయువు వంటి సమస్యలతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఆహారనాళమును




ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.9. వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదించేలా చేస్తుంది :-వయస్సు కారణంగా వచ్చే వృద్ధాప్యాన్ని తగ్గించేందుకు గరంమసాలాలో ఉండే మిరియాలు %డ% జీలకర్ర వంటి పదార్థాలకు సహకరించినందుకు గానూ మనం ప్రత్యేకమైన కృతజ్ఞతలను వాటికి చెప్పాలి. మిరియాలలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్, యాంటీ బాక్టీరియల్ %డ% యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉన్న కారణంగా ఇవి అద్భుతమైన యాంటీ-ఏజింగ్గా పనిచేస్తూ మీకు మంచి ప్రయోజనాలను అందిస్తాయి. మీ ఇంట్లోనే గరం మసాలాను ఎలా తయారు చేయాలి ?ఇంత వరకూ మీరు గరంమసాలా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసుకున్నారు కదా, ఇప్పుడు గరంమసాలా తయారీ విధానాన్ని కూడా తెలుసుకోండి.గరంమసాలా తయారీకి కావలసినవి :-ట కప్పు కొత్తిమీర విత్తనాలు2 టేబుల్ స్పూన్ల మిరియాలు2 టేబుల్ స్పూన్ల లవంగాలు2 టేబుల్ స్పూన్ల ఏలకులు1 టేబుల్ స్పూన్ జీలకర్ర3-4 స్టార్ సొంపు1-ఇంచ్ గల దాల్చిన చెక్క2 పలావు ఆకుల్చు జాజికాయ తయారీ విధానం:ఒక స్కిల్లెట్లో అన్ని సుగంధ ద్రవ్యాలను వేసి, వాటిని 5 నిమిషాలు బాగా వేపినట్లుగా కాల్చండి.అలా వేయించిన పదార్థాలన్నింటిని పొడిగా అయ్యే వరకు అన్ని మసాలా దినుసులను ఒక మిక్సీలో బాగా గ్రైండ్ చేయాలి.ఇప్పుడు, మీరు వంటలలో ఉపయోగించడం కోసం గరంమసాలా సిద్ధంగా ఉంది.

# ఆపిల్ సిడర్ వినేగార్ తో యాక్నేను ఎలా తగ్గించుకోవచ్చు?

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): యాపిల్ సిడర్ వినేగార్ ద్వారా అందే బ్యూటీ బెనిఫిట్స్ అనేవి ఈ మధ్య కాలంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. షుగర్, ఈస్ట్ మరియు ఆపిల్స్ నుంచి తయారైన ఈ ఒక రకమైన వినేగార్ బ్రౌనిష్ గోల్డ్ కలర్ లో ఉంటుంది. దీని నుంచి అనేక సౌందర్య అలాగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వివిధ రకాల చర్మ సమస్యలను తగ్గించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ ను ఉపయోగించడం ప్రాచుర్యం పొందిన విషయమే.అందుకే, దీన్ని ఎసెన్షియల్ స్కిన్ కేర్ ఇంగ్రీడియెంట్ గా పేర్కొంటారు. బ్యూటీ రొటీన్ లో యాపిల్ సిడర్ వినేగార్ ను ముఖ్యమైన స్థానం లభించడానికి కూడా ఒక కారణం ఉంది. ఈ పదార్థంలో వివిధ చర్మ సమస్యలను నివారించే గుణాలు కలవు.ఉదాహరణకు, ఇందులో అల్ఫా హైడ్రాక్సిల్ యాసిడ్స్ కలవు. ఈ పదార్థాలు చర్మంపై పేరుకున్న డెడ్ స్కిన్ సెల్స్ ను తొలగిస్తాయి. అలాగే, చర్మానికి నిగారింపును అందిస్తాయి. స్కిన్ టెక్చ్సర్ ను మెరుగుపరిచే గుణాలు కూడా ఇందులో పుష్కలంగా కలవు. అలాగే, స్కిన్ ఇన్ఫెక్షన్స్ కూడా తొలగిపోతాయి.యాక్నేను తగ్గించేందుకు యాపిల్ సిడర్ వినేగార్ అత్యద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో, సిట్రిక్, లాక్టిక్ మరియు ఎసిటిక్ యాసిడ్స్ కలవు. ఇవి చర్మం యొక్క పీహెచ్ లెవెల్స్ ను బాలన్స్ చేస్తాయి. యాక్నేకు దారితీసే బాక్టీరియాను నశింపచేస్తాయి. ఇందులో, లభించే యాంటీ ఇంఫ్లేమేటరీ ప్రాపర్టీస్ అనేవి యాక్నే ద్వారా తలెత్తే ఇంఫ్లేమేషన్ , రెడ్ నెస్ తో పాటు దురదను తగ్గించి ఉపశమనాన్ని అందిస్తాయి. వివిధ అధ్యయనాలలో ఈ విషయం స్పష్టమైంది. యాపిల్ సిడర్ వినేగార్ అనేది యాక్నే బారిన పడే చర్మాన్ని సంరక్షిస్తుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని పైపూతగా స్కిన్ పై వాడితే స్కిన్ పోర్స్ లో దాగున్న మురికి అలాగే బాక్టీరియా తొలగిపోతాయి. దీన్ని రెగ్యులర్ గా వాడితే యాక్నే సమస్య తగ్గిపోతుంది.ఆపిల్ సిడర్ వినేగార్ ని యాక్నే ప్రోన్ స్కిన్ కలిగిన వారు ఏ విధంగా వాడితే వారి చర్మానికి మేలు కలుగుతుందో ఇక్కడ సరళంగా వివరించాము.యాక్నే సమస్యను తగ్గించుకునేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ టోనర్ ను తయారుచేయడమెలా?కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల డిస్టిల్డ్ వాటర్1 టేబుల్ స్పూన్ అలోవెరా జెల్ఎలా వాడాలి:్న ఈ పదార్థాలన్నిటినీ కలిపి మిశ్రమాన్ని తయారుచేయండి.్నఈ మిశ్రమాన్ని ఒక స్ప్రే బాటిల్ లోకి తీసుకుని చల్లటి అలాగే పొడి ప్రాంతంలో భద్రపరచండి.్న ఈ టోనర్ ని కాటన్ బాల్ పై కాస్తంత స్ప్రే చేయండి.్న ఈ కాటన్ బాల్ తో చర్మాన్ని సున్నితంగా రుద్దండి.ఎలా పనిచేస్తుంది?ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ అనేవి అలోవెరా జెల్ లో లభించే యాంటీ ఆక్సిడెంట్స్ తో కలిసి చర్మాన్ని సంరక్షిస్తాయి. యాక్నేకి దారితీసే బాక్టీరియాను తొలగిస్తాయి. అలాగే, ఈ టోనర్ అనేది తరచూ యాక్నే బారిన పడే వారికి ఇంఫ్లేమేషన్ మరియు ఇచీనెస్ నుంచి తక్షణ ఉపశమనం అందిస్తుంది.యాక్నేను తొలగించడం కోసం యాపిల్ సిడర్ వినేగార్ పేస్ట్ ను తయారుచేయడమెలాకావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్3 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా1 టీస్పూన్ డిస్టిల్డ్ వాటర్ఎలా వాడాలి:్న పైన పేర్కొన్న పదార్థాలని బాగా కలిపి పేస్ట్ ను తయారుచేయండి.్న ప్రభావిత ప్రాంతంపై దీనిని అప్లై చేయండి.్న ఐదు నుంచి పది నిమిషాల పాటు అలాగే ఉంచండి.్న గోరువెచ్చటి నీటితో శుభ్రంగా కడగండి.ఎలా పనిచేస్తుంది:యాపిల్ సిడర్ వినేగార్ లోని సుగుణాలు బేకింగ్ సోడాలోని యాంటీ ఫంగల్ ప్రాపర్టీస్ తో కలిసి చర్మాన్ని డీటాక్సిఫై చేసేందుకు తోడ్పడతాయి. తద్వారా, యాక్నేకు దారితీసే బాక్టీరియాను తొలగిస్తాయి. యాక్నేను తొలగించేందుకు ఆపిల్ సిడర్ వినేగార్ స్క్రబ్:కావాల్సిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడర్ వినేగార్2 టేబుల్ స్పూన్ల గ్రాన్యులేటెడ్ షుగర్ఎలా వాడాలి:్న ఈ పదార్థాలని బాగా కలపండి.్న తయారైన మిశ్రమంతో ముఖంపై స్క్రబ్ చేయండి.్న గోరువెచ్చటి నీటితో రిన్స్ చేయండి.ఎలా పనిచేస్తుందిఈ స్క్రబ్ చర్మాన్ని ఎక్స్ఫోలియెట్ చేసేందుకు తోడ్పడుతుంది. పోర్స్ లో పేరుకున్న మురికిని తొలగించి ఇన్ఫెక్షన్ కు దారితీసే బాక్టీరియాపై పోరాటం జరుపుతుంది. ఆపిల్ సిడర్ వినేగార్ లో ఉండే యాసిడిక్ ప్రాపర్టీస్ షుగర్ లో ఉండే హ్యూమేక్టన్ట్ ఏజెంట్స్ తో కలిసి చర్మం యొక్క పీ హెచ్ లెవల్స్ ని బాలన్స్ చేసేందుకు తోడ్పడతాయి.

ఆ విధంగా యాక్నే బ్రేకవుట్స్ ను తొలగిస్తాయి.ఆపిల్ సిడర్ వినేగార్ స్టీమ్కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్స్ ఆపిల్ సిడర్ వినేగార్2 కప్పుల బాయిల్డ్ వాటర్3 లేదా నాలుగు చుక్కల టీ ట్రీ ఆయిల్ఎలా వాడాలి:్న బాయిల్డ్ వాటర్ ని ఒక పెద్ద పాత్రలోకి తీసుకోండి. అందులో పైన పేర్కొన్న పదార్థాలను వేయండి.్న ఈ నీటిని ముఖానికి ఆవిరి పట్టించండి. ఈ క్రమంలో ఆవిరి బయటకు పోకుండా తలపై టవల్ తో కవర్ చేసుకోండి.్న ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆవిరి పట్టండి.్న గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోండి.ఇదెలా పనిచేస్తుంది:పోర్స్ లో పేరుకుపోయిన డెడ్ స్కిన్ సెల్స్ అలాగే మురికి వలన యాక్నే సమస్య తలెత్తుతుంది. ముఖానికి ఆవిరిపట్టేటప్పుడు మూసుకుపోయిన పోర్స్ అనేవి తెరుచుకుంటాయి. ఆ విధంగా పోర్స్ క్లీన్ అవుతాయి. ఈ విధానంలో ఆవిరి పెట్టడం ద్వారా ఆపిల్ సిడర్ వినేగార్ మరియు టీ ట్రీ ఆయిల్ లోని సుగుణాలు చర్మంలోకి ప్రవేశించి చర్మాన్ని నరిష్ చేస్తాయి. ఆ విధంగా యాక్నే సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది.



## దేవరతో పోటీకి సై అంటోన్న ఈగ విలన్

ఈగ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్. ఆ తర్వాత విక్రాంత్ రోన సినిమాతో తెలుగులో సూపర్ వసూళ్లు రాబట్టి.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించాడు. ఇప్పుడు మాక్స్ సినిమాతో మరోసారి వినోదాన్ని అందించేందుకు రెడీ అంటున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. సుదీప్ జూనియర్ ఎన్టీఆర్‌తో పోటీ పడబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తారక్ నటిస్తోన్న దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం మాక్స్ చిత్రాన్ని కూడా ఇదే రోజున విడుదల చేసేందుకు రెడీ అవుతున్నారని ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. కొరటాల శివ దర్శకత్వంలో తారక్ నటిస్తోన్న దేవర గ్లింప్స్ నెట్టింటిని షేక్ చేస్తూ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. మాస్ మూవీ లవర్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించడం ఖాయమని గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఇక విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఫ్యామిలీ ఆడియెన్స్‌తోపాటు మాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న తారక్, సుదీప్ మధ్య పోటీ ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## హడావిడి అస్సలు వద్దు..

నిదానమే ప్రధానం.. దేనికైనా ఓపిక ఉండాలంటారు పెద్దోళ్లు. నానిని చూస్తుంటే ఇదే అనిపిస్తుందిప్పుడు. పాన్ ఇండియా అంటూ హడావిడి అస్సలు పడట్లేదు.. అలాగని ప్రపంచం ఫాలో అవుతున్న పాన్ ఇండియన్ మార్కెట్ వద్దనడం లేదు. దానికోసం సపరేట్‌గా ఓ ప్లాన్ ఫాలో అవుతున్నారు. మరి అదేంటి..? ఆయనేం చేస్తున్నారు..? నిదానమే ప్రధానం.. దేనికైనా ఓపిక ఉండాలంటారు పెద్దోళ్లు. నానిని చూస్తుంటే ఇదే అనిపిస్తుందిప్పుడు. పాన్ ఇండియా అంటూ హడావిడి అస్సలు పడట్లేదు.. అలాగని ప్రపంచం ఫాలో అవుతున్న పాన్ ఇండియన్ మార్కెట్ వద్దనడం లేదు. దానికోసం సపరేట్‌గా ఓ ప్లాన్ ఫాలో అవుతున్నారు. మరి అదేంటి..? ఆయనేం చేస్తున్నారు..? కరోనాకు ముందే పాన్ ఇండియన్ మార్కెట్ ఆప్షన్ మాత్రమే.. కానీ ఇప్పుడది అవసరం.. రేపటికి అత్యవసరంగా మారిపోతుందేమో..? అందుకే హీరోలంతా అటు వైపు పరుగులు తీస్తున్నారు. నాని కూడా దీనికి మినహాయింపేమీ కాదు. ఈయన కూడా పాన్ ఇండియన్ మార్కెట్ దృష్టిలో పెట్టుకునే లు చేస్తున్నారు కాకపోతే దానికోసం ప్రత్యేకంగా ఆ రూట్ ఫాలో అవుతున్నారు. ప్రభాస్, యశ్ మాదిరి అందరూ రాత్రికి రాత్రే పాన్ ఇండియన్ హీరోలైపోరు. దానికి చాలా ఓపిక కావాలి.. నాని అదే చేస్తున్నారిప్పుడు.. నెమ్మదిగా ఒక్కో పావు కదుపుతున్నారు. శ్యామ్ సింగరాయ్‌తో తొలిసారి పాన్ ఇండియ కోసం ట్రై చేసారు.. ఆ తర్వాత దసరా, హాయ్ నాన్నకు ఇదే ఫార్ములా అప్లై చేసారు. మధ్యలో అంటే సుందరానికి ను కేవలం సౌత్‌లోనే విడుదల చేసారు.







## నాకు నేనే పోటీ..

ఇండిపెండెన్స్ డే వీక్‌లో తమన్నా భాటియా చేసిన ఓ విషయాన్ని డిసెంబర్ 6న రష్మిక మందన్న రిపీట్ చేయబోతున్నారా? తమన్నా ఒక్క విషయంలో సక్సెస్ అయితే, తాను రెండు లతోనూ విజయాన్ని మూటగట్టు కోవాలనుకుంటున్నారా?తనకు తానే పోటీ అని మాటల్లో చెప్పుకోవడం వేరు... నిజ జీవితంలో అలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ఎమోషనల్‌గా బ్యాలన్స్ చేసుకోవడం వేరు... ఎలా బ్యాలన్స్ చేస్తానా? అనే ఆలోచనల్లోనే ఉన్నారా నేషనల్ క్రష్.. మాట్లాడుకుందాం రండి...ఇండిపెండెన్స్ డే వీక్‌లో తమన్నా భాటియా చేసిన ఓ విషయాన్ని డిసెంబర్ 6న రష్మిక మందన్న రిపీట్ చేయబోతున్నారా? తమన్నా ఒక్క విషయంలో సక్సెస్ అయితే, తాను రెండు లతోనూ విజయాన్ని మూటగట్టుకోవాలనుకుంటున్నారా? తనకు తానే పోటీ అని మాటల్లో చెప్పుకోవడం వేరు... నిజ జీవితంలో అలాంటి పరిస్థితి వచ్చిన ప్పుడు ఎమోషనల్‌గా బ్యాలన్స్ చేసుకోవడం వేరు... ఎలా బ్యాలన్స్ చేస్తానా? అనే ఆలోచన ల్లోనే ఉన్నారా నేషనల్ క్రష్.. మాట్లాడుకుం దాం రండి... లాస్ట్ ఇయర్ యానిమల్‌తో మెప్పించిన రష్మిక మందన్న, ఈ ఏడాది ఇప్పటిదాకా అకౌంట్ ఓపెన్ చేయనేలేదు. ఇయర్ మొత్తం వెయిట్ చేసిన అభిమానులను ఇయర్ ఎండింగ్‌లో పలకరించడానికి రెడీ అయిపోతున్నారు. అందులోనూ నార్త్ అండ్ సౌత్ ఆడియన్స్ కి ఒకేసారి హలో చెప్పడానికి రెడీ అవుతున్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు శంభాజీ మహరాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చావా. ఇందులో శంభాజీ పాత్ర ఏసుబాయి కేరక్టర్‌లో నటిస్తున్నారు రష్మిక మందన్న. డిసెంబర్ 6న విడుదలకు రెడీ అవుతోంది చావా మూవీ. హిస్టారికల్ కావడంతో సౌత్‌లోనూ ఈ పట్ల ఆసక్తి మెండుగా కనిపిస్తోంది.అటు పుష్పరాజ్‌కి నచ్చిన శ్రీవల్లిగానూ సేమ్ డేట్‌లోనే ఆడియన్స్ ని పలకరించడానికి సిద్ధమవుతున్నారు నటి రష్మిక మందన్న. పుష్ప కు సీక్వెల్ పుష్ప2 డిసెంబర్ 6న విడుదల కానుంది. ఆల్రెడీ విడుదలైన సూసేకీ పాటలో అల్లు అర్జున్, రష్మిక కెమిస్ట్రీ ఓహో అనిపిస్తోంది. లిరికల్ వీడియోలో మీరు చూసినదానికి వెయ్యింతలు ఒరిజినల్ సాంగ్‌లో చూడటానికి సిద్ధంగా ఉండమని ఊరిస్తున్నారు మేకర్స్. సో డిసెంబర్ లో పండగ చేసుకోవడానికి మీరందరూ రెడీ అయిపోండని అభిమానులకు గట్టిగానే చెబుతున్నారు రష్మిక మందన్న.

## త్రిశూలంతో విశ్వంభర లుక్ వైరల్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను అభిమానులు ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. చిరంజీవి ప్రస్తుతం టైటిల్ రోల్‌లో నటిస్తున్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. నేడు చిరుకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ విశ్వంభర నుంచి కొత్త పోస్టర్ షేర్ చేశారు మేకర్స్. అతీత శక్తులతో నిండిపోయిన త్రిశూలాన్ని చేతపట్టుకున్న చిరంజీవి లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆష్రిత వేముగంటి నందూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే పాపులర్ యాక్షన్ కొరియోగ్రఫర్ %ూాఅశ్రీఖతీఖుంబ% పర్యవేక్షణలో విశ్వంభరలో వచ్చే హై ఆక్టేన్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు మేకర్స్ తెలియజేశారని తెలిసిందే. యాక్షన్ సీక్వెన్స్ కోసం సెట్స్‌లోకి ఎంటరైన విజువల్స్ వీడియోను మేకర్స్ షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది.

## పూరీ సంచలన నిర్ణయం?



డైరెక్టర్ పూరీ జగన్నాథ్ లైగర్ లాంటి డిజాస్టర్ తర్వాత డబుల్ ఇస్మార్ట్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. రామ్ హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమా సూపర్ హిట్ కావడంతో దానికి సీక్వెల్ గా తెరకెక్కిన డబుల్ ఇస్మార్ట్ సినిమా మీద కూడా అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది కానీ ఏమాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. ఒక రకంగా పూరి జగన్నాథ్ కి ఇది మరొక సెట్ బ్యాక్ అని చెప్పాలి. అయితే ఇక్కడ అదృష్టం ఏమిటి అంటే సినిమా రిలీజ్ కి ముందే ఈ సినిమాకి సంబంధించిన బిజినెస్ క్లోజ్ చేశారు. ఓటీటీలో మంచి డీల్ వచ్చింది. అలాగే ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి ఈ సినిమా మొత్తం థియేటర్ హక్కులను 60 కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశాడు. అయితే ఆయన ఇప్పుడు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిజానికి నిరంజన్ రెడ్డి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని భారీగానే డబ్బులు సంపాదించారు. ఆ నమ్మకంతోనే ఆయన మరిన్ని సినిమాలు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. పూరీ జగన్నాథ్ మీద నమ్మకంతో ఆయన తనతో సినిమా చేస్తానని మాటిచ్చిన కారణంగా ఈ సినిమా హక్కులు కొనుగోలు చేశాడు. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఈ సినిమా కొనుగోలు చేసినందుకు నిరంజన్ రెడ్డి దాదాపు 40 కోట్ల రూపాయల వరకు నష్టపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే అంతకుముందు భవిష్యత్తులో చూద్దాం అని పూరి జగన్నాథ్ మాట ఇచ్చినట్టుగా ఇప్పుడు నిరంజన్ రెడ్డి బ్యానర్ లో ఒక సినిమా చేయడానికి సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. తేజ సజ్జ హీరోగా పూరి జగన్నాథ్ ఒక సినిమా చేయబోతున్నాడని అంటున్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక మిషన్

మొదటి పేజీ తరువాయి భాగం




పనులపై సంబంధిత విభాగాలు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తాయి. ఏ గడువులోగా ఎంత పని జరుగుతుందనే నిర్ణీత కాల వ్యవధిని ఇందులో పొందుపరుస్తారు. ఎప్పటివరకు ఏయే పనులు పూర్తవుతాయనే పనుల అంచనాలను ప్రస్తావిస్తారు. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించేందుకు ఆయా విభాగాలు ప్రత్యేక విధానం అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్రమం తప్పకుండా పనితీరును సమీక్షించుకొని పర్యవేక్షణకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించింది. స్పీడ్ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక విభాగం ప్రత్యేకంగా ఆన్లైన్ పోర్టల్ను నిర్వహిస్తుంది. ఏ రోజుకు ఎంత పని జరిగిందనే అప్ డేట్ డేటాను ఇందులో పొందుపరుస్తుంది.

స్పీడ్ ప్రోగ్రామ్ లోని 19 ప్రాజెక్టులు

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్,
శాటిలైట్ టౌన్ల అభివృద్ధి,
మెట్రో రైలు విస్తరణ,
జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణ,
రీజినల్ రింగ్ రోడ్,
హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్లు, రాష్ట్రంలో కొత్త విమానాశ్రయాలు,
ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం,
మహిళా శక్తి పథకం అమలు,
జిల్లా సమాఖ్య భవనాల నిర్మాణం,
రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్సులు,
అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సంస్థాగత అభివృద్ధి,
ఐటీఐలలో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు, కొత్త ఉస్మానియా హాస్పిటల్, 15 కొత్త నర్సింగ్, 28 కొత్త పారా మెడికల్ కాలేజీలు,
హెల్త్ టూరిజం ప్రమోషన్
ఎకో టూరిజం ప్రాజెక్టుల ప్రమోషన్,
టెంపుల్ సర్క్యూట్స్ టూరిజం,
యాంటీ డ్రగ్స్ స్ట్రాటజీ అమలు

# పర్యాటక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాకు వినతి



హనుమకొండ : తెలంగాణ టూరిజం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారి వయోపరిమితిని 61 సంవత్సరాలకు పెంచాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి. రాజాకు టూరిజం ఉద్యోగులు కోరారు. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో పాల్గొనేందుకు హనుమకొండకు విచ్చేసిన డి. రాజాకు టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్బు రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రాజాను కోరినట్లు చెప్పారు. టూరిజం కార్పొరేషన్ లో గత 23 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా తాము ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, కానీ నేటివరకు తమను క్రమబద్ధీకరించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన జరిగిన తరువాత టూరిజం కార్పొరేషన్ కు 941 పోస్టులు కేటాయించారని, కాంట్రాక్టు పద్ధతిలో 170 మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. క్రమబద్ధీకరణ విషయములో ఆర్థిక పరమైన బాధ్యత టూరిజం కార్పొరేషనే భరిస్తుందని కార్పొరేషన్ ఎం. డి కూడా ప్రభుత్వానికి లేఖ రాశారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమకు 61 సంవత్సరాల కాలపరిమితి పెంచుతూ రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల ప్రత్యేక నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. సాంబశివ రెడ్డి, నాయకులు శ్రీధర్ రెడ్డి, శ్యామ్, అజయ్, శ్రీనివాస్, తిరుపతి, సదానందం, రాఘవేంద్ర, కిరణ్, సతీష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ ను నిర్వహించే అవకాశం మాకు ఇప్పించండి

భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్స్, ఫుట్బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు వసతులు ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలిపిన ముఖ్యమంత్రి



2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్లో నిర్వహించిన విషయాన్ని కేంద్ర మంత్రి మాండవీయ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్లో ఒలింపిక్స్, ఆసియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్ తెలంగాణలో నిర్వహించే అవకాశం ఇప్పించాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2025, జనవరిలో నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు హైదరాబాద్కు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాలవెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్ని రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రికి తెలిపిన ముఖ్యమంత్రి స్పోర్ట్స్ యూనివర్సిటీకి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర మంత్రి మాండవీయకు విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడా వసతుల అభివృద్ధికి ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని పెంచాలని కేంద్ర మంత్రిని కోరిన ముఖ్యమంత్రి జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్ బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అప్గ్రెడేషన్ కు సమర్పించిన డీపీఆర్లను ఆమోదించాలని కేంద్ర మంత్రి మన్ సుఖ్ ఎల్ మాండవీయను కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# మహిళ జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి: మహిళ కమిషన్ కు ఫిర్యాదు.

నాగర్ కర్నూల్ జిల్లా కొండారెడ్డి పల్లికి గ్రౌండ్ రిపోర్టుకు వెళ్లిన మహిళ జర్నలిస్టులు సరిత, విజయ రెడ్డిల పై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నెరేళ్ల శారదను మహిళా జర్నలిస్టులు కలిసి ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ఫ్యాక్షనిస్టు వాతావరణం నెలకొందని మహిళ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. రిపోర్టింగ్ కు వెళ్లిన మహిళా జర్నలిస్టులపై కొండారెడ్డి పల్లిలో కొందరు గూండాల్లాగా వ్యవహరించి దాడి చేయడమే కాకుండా, తీవ్రమైన అసభ్యకరంగా వ్యవహరించారని మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ కు తెలిపారు. ఈ దుశ్చర్యలకు పాల్పడ్డవారి పై చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోరారు. మహిళ కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేసిన వారిలో %ఖఔజీ% రాష్ట్ర నాయకులు ఎ.రమణ కుమార్ కూడా ఉన్నారు.

# జుక్కల్లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు





జుక్కల్
మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నాడు కాంగ్రెస్లో చేరారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితుల్కై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుండి జ్కె మల్వార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు పటేల్, జుక్కల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గంగనాయక్, పెద్ద ఎడ్గి మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, మాజీ ఎంపీటీసీ విజయ్ పటేల్ బీజేపీ పార్టీ నుండి మాజీ ఏఎంసీ సాయాగౌడ్, జుక్కల్ మాజీ సర్పంచ్ రాములు సెట్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాజు పటేల్, పెద్దఎడ్గి రిటైర్డ్ టీచర్ నివర్తి గురూజీలు కాంగ్రెస్లో చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా కాంగ్రెస్లోకి ఆహ్వానం పలికారు.

# రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలి



అఖిలాభారత కిసాన్ ఫ్రిపరేషన్
ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్
మండలంలోని అంబేద్కర్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రుణమాఫీ కానీ అధికారులను వెంటనే విచారణ చేసి సస్పెండ్ చేయాలని రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని నినాదాలు ఇస్తూ తహసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి వినతి తహసిల్దార్ రాజకుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాక ఆఫీసుల చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒకపక్క బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా రైతులకు ఇబ్బంది పెడుతున్నారని ప్రభుత్వం వెంటనే వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతులందరికీ రెండు లక్షల రూపాయలు వెంటనే వాళ్ళ అకౌంట్లో జమ చేయాలని కొత్త రుణాలు ఇచ్చి రైతాంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే మూడు నెలలు అవుతుంది వ్యవసాయం మొదలుపెట్టి వానకాలం పంటలన్నీ పెట్టుబడి పెట్టి రుణమాఫీ కాక రైతులందరూ ప్రైవేటు వ్యక్తుల ద్వారా అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ రైతాంగాన్ని కాపాడాలని ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయలు వెంటనే ప్రకటించి వాళ్ళ అకౌంట్లో జమ చేసి రైతులను కాపాడి కొత్త రుణాలను ఇచ్చే విధంగా బ్యాంకర్లకు ప్రభుత్వ అధికారులకు తెలపాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాంకర్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కన్వీనర్ గోనే రామచందర్, రౌతు శ్రీనివాస్, ఎన పోతుల సాంబయ్య, మండల ఐలయ్య, జక్కా అశోక్, యారా సంపత్,దత్తు దూడయ్య, వడ్లకొండ పరుశరాములు, సోమిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మైన్ పదవికి చీకోటి మనోజ్ కుమార్ అర్హుడు

## .. ముక్తకంఠంతో కోరుతున్న నిజాంసాగర్, పిట్లం మండలాల ప్రజలు



నిజాంసాగర్
మండలంలోని మాగి గ్రామానికి చెందిన చీకోటి మనోజ్ కుమార్ పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవికి అన్ని రకాలుగా అర్హుడని, ఆయనకే ఏఎంసీ చైర్మెన్ పదవిని కట్టబెట్టాలని పిట్లం, నిజాంసాగర్ మండలాల ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు అదిష్ఠానాన్ని కోరుతున్నారు. చీకోటి మనోజ్ కుమార్ తండ్రి చీకోటి రాంకిష్టయ్య సైతం ఇతర పార్టీల వారు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎంత ఆశ జూపినా పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజాప్రతినిదులకు సైతం తనవంతు సలహాలు, సూచనలు అందించి పార్టీలోనే కొనసాగారని, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొనసాగిన కాలంలో డిసిసి అధ్యక్షులుగా డి శ్రీనివాస్ ఉన్న సమయంలో సైతం రాంకిష్టయ్య కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచాడని కొనియాడారు. పిట్లం ఏఎంసీ చైర్మెన్గా సైతం రాంకిష్టయ్య ఎనలేని సేవలందించారని వారు అన్నారు. ఇప్పుడు అదే తీరుగా రాంకిష్టయ్య కుమారుడైన చీకోటి మనోజ్ కుమార్ కు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని ఇచ్చి కాంగ్రెస్ అదిష్ఠానం పార్టీ ప్రతీ ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తుందన్న మాట నిలబెట్టుకోవాలని మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

# నవోదయలో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నిజాంసాగర్
మండలంలోని జవహర్ నవోదయా విద్యాలయంలో 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతిలో సీట్లకు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని నవోదయా ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో శుక్రవారం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలకు ఆన్లైన్ అప్లికేషన్ సమర్పించేందుకు సెప్టెంబర్ 16, 2024 చివరితేదీ కాగా 18 జనవరి 2025వ తేదీనా ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని, దరఖాస్తులను సంబందిత నవోదయా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కొరకు జవహర్ నవోదయా ప్రిన్సిపాల్ సెల్ 9701907749 నెంబర్ను సంప్రదించాలని సూచించారు.

# అక్రమంగా తరలిస్తున్న కోడెలు ఆవు దూడ పట్టివేత

మండలం డబ్బా
గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు కోడేలు ఒక ఆవు దూడలను ట్రాలి ఆటోలో తరలిస్తున్నారని పక్క సమాచారంతో శుక్రవారం పట్టుకోవడం జరిగింది.

ఆడేపల్లి నుండి డబ్బా గ్రామం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తుండగా డబ్బా ఎక్స్ రోడ్ వద్ద పట్టుకోని ట్రాలీ ఆటో సీజ్ చేసి ట్రాలీఆటో డ్రైవర్ కంబాల హరి ప్రసాద్ తండ్రి చంద్రయ్య చింతలమానేపల్లి పై కేసు నమోదు చేసుకొని రెండు కోడెలను ఒక ఆవు దూడను కాగజ్ నగర్ గోషాలకు తరలించడం జరిగిందనీ ఎస్ఐ ఇస్లావత్ నరేష్ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంతటి మల్లేష్....



నాగర్ కర్నూల్ జిల్లా... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సామాజిక నాయకుడు, అభినవ అంబేద్కర్, ఎస్సీ వర్గీకరణ విజయ సారథి మందకృష్ణ మాదిగ ను అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి మల్లేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై ఏండ్ల జాతి బిడ్డల భవిష్యత్ కలను పెద్దల సహకారంతో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు తీసుకురావడం కోసం కృషి చేసిన మీకు యావత్తు మాదిగ మాదిగ ఉప కులాలు, ప్రతిఒక్కరు రుణపడి ఉంటారని అందుకు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్, నరేష్ మాదిగ తదితరులు అన్నారు.

# ఇంచార్జి ఏవో గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్ కుమార్



సాధారణ బదిలీల్లో భాగంగా తాండూర్ మండల వ్యవసాయ అధికారి గా విధులు నిర్వహించిన కిరణ్మయి మందమర్రికి బదిలీ కాగా బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ తాండూరు కు ఏఓ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వ్యవసాయ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతు సమస్యల పరిష్కారానికి పనిచేయాలని కోరారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

నిజామాబాద్
జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ, అనూప, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి రైతు సంఘాల ఆందోళనకు పూర్తి మద్దతు

నిజామాబాద్ జిల్లా
కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ కోసం శనివారం రైతు సంఘాలు చేపట్టే ఆందోళన కార్యక్రమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పల్లె గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794